VELTHURU TELUGU DAILY

వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ :మంగళవారం 22.09.2026

సంపుటి : 09 సంచిక : 101, పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com

బాలాపూర్ గణేశుడిని దర్శించుకున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, మంత్రులుకోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి ఇంచార్జి సెక్రటరీ సచిన్ సావంత్ లకు ఘన స్వాగతం పలికిన బాలపూర్ గణేష్ ఉత్సవ సమితి, కాంగ్రెస్ పార్టీ నాయకులు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

తెలంగాణ ఉద్యమ సేవకుల
కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక భరోసా

లింగాల కేదారి–పుష్పలత కుటుంబానికి రూ.10 లక్షలు.. మండల రాజు తల్లిదండ్రులకు రూ.5 లక్షలు

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 21:

తెలంగాణ మలిదశ ఉద్యమంలో అంకిత భావంతో సేవలందించిన దివంగత లింగాల కేదారి, ఆయన భార్య దివంగత శ్రీమతి పుష్పలత కుటుంబాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు మానవతా దృక్పథంతో స్పందించారు. వారి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని అధికారులను ఆదేశించారు.తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో కేదారి దంపతులు అందించిన సేవలను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. హనుమకొండలోని శాంతినగర్, పోస్టల్ కాలనీకి చెందిన కేదారి దంపతులు సాధారణ హోటల్ నిర్వహిస్తూ, "అన్నం పరబ్రహ్మ స్వరూపం.. ఆహారాన్ని వృథా చేయకూడదు" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఉద్యమ సమయంలో ఉద్యమకారులకు ఉచితంగా భోజనం, టిఫిన్లు, టీ అందిస్తూ తమ వంతు సహకారం అందించారు.లింగాల కేదారి 2026 సెప్టెంబర్ 9న ఆయన భార్య పుష్పలత సెప్టెంబర్ 10న విషాదకర ఘటనలో మృతి చెందారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి CMRF నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం మంజూరైంది. మంజూరైన మొత్తాన్ని అర్హులైన చట్టబద్ధ వారసులు, కుటుంబ సభ్యులకు అందించేలా చర్యలు తీసు

కోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్‌ను అధికారులు ఆదేశించారు. ▶ మిగతా 2లో

జూరాల నీటి సమస్యకు గత ప్రభుత్వ వైఫల్యాలే కారణం: మంత్రి జూపల్లి

- జూరాల వద్ద అదనపు రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్లే ఇబ్బందులు
- పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం కేంద్రాన్ని కోరాం

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 21:

జూరాల ఆయకట్టు కింద ప్రస్తు

తం నెలకొన్న నీటి ఎద్దడి పరిస్థితికి గత ప్రభుత్వ హయాంలో సరైన నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచకపోవడమే ప్రధాన కారణమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం సీఎల్పీ మీడియా సెంటర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం: మంత్రి సీతక్క

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ ఉద్యమ వేత్త, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ మీద వున్న ఆయన విగ్రహానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరంలో పాల్గొని, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ, అనంతరం తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడారని గుర్తు చేశారు.

రూ.813 కోట్ల పరిహారం తక్షణమే రైతులకు చేరాలి

- భూసేకరణ, పునరావాస చెల్లింపులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- విడుదలైన నిధులు ప్రభుత్వ ఖాతాల్లో మూలుగుతుంటే సహించేది లేదు
- కలెక్టర్లు స్వయంగా జోక్యం చేసుకొని ప్రక్రియను వేగవంతం చేయాలి
- ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసేందుకే రూ.6 వేల కోట్లకు సీఎం హామీ
- భూములిచ్చే రైతుల పట్ల న్యాయబద్ధంగా, మానవీయంగా వ్యవహరించాలి

- నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 21:

బీసీ సంక్షేమ శాఖపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష

- బీసీ మహిళలకు 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకం అప్లికేషన్ ప్రక్రియ, పథకం అమలుపై చర్చ
- బీసీ గురుకులాలు, హాస్టల్ ల పనితీరుపై చర్చ

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, విద్యా కార్యక్రమాలపై మినిస్టర్ క్వార్టర్స్ లో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బీసీ మహిళలకు అందిస్తున్న 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకం అప్లికేషన్ ప్రక్రియ,పథకం అమలు, బీసీ గురుకులాలు, హాస్టల్ల పనితీరు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై మంత్రి విస్తృతంగా చర్చించారు.'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకం కింద ఇప్పటివరకు 4 లక్షల 6 వేల దరఖాస్తులు అందినట్లు అధికారులు మంత్రికి వివరించారు. కుట్టు మిషన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 30వ తేదీతో ముగియనున్నందున, అర్హులైన బీసీ మహిళలకు పథకం

ప్రయోజనం అందేలా ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

ధరణి, భూభారతి భూ అక్రమాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి: బీజేపీ డిమాండ్

- పాయల్ శంకర్ బిజెపి శాసనపక్ష ఉప నాయకులు

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 21, 2026:

ధరణి వ్యవస్థ అమల్లోకి వచ్చిన తర్వాత మాయమైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న లక్షల ఎకరాల భూములపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. ధరణి పేరుతో జరిగిన భూ అక్రమాలపై విచారణ జరిపిస్తామని గతంలో ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం భూభారతి పేరుతో అదే విధానాన్ని కొనసాగిస్తోందని బీజేపీ విమర్శించింది.ధరణి స్థానంలో భూభారతి తీసుకువచ్చినప్పటికీ, పేరు మార్పు తప్ప ప్రజలకు న్యాయం జరగలేదని పార్టీ ఆరోపించింది.

పట్టణ పేదల సొంతింటి కలకు తొలి అడుగు

- ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు శంకుస్థాపన
- రాయదుర్గం మల్కం చెరువు సమీపంలో నిర్మాణ పనులకు శ్రీకారం
- పేదవాడి ఆత్మగౌరవమే ఇందిరమ్మ టవర్స్ లక్ష్యం
- పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- వచ్చే బోనాల నాటికి ఇక్కడి నుంచే బోనాలు ఎత్తించేలా పనులు పూర్తి చేస్తాం
- ఖరీదైన ప్రాంతాల్లోనే పేదలకు సొంత ఇళ్లు.. ఉచిత రిజిస్ట్రేషన్‌తో హక్కులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

హెల్త్ ఇన్నోవేషన్స్ కేంద్రంగా తెలంగాణ

- టెక్నాలజీతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు
- కొత్త తరహా ఆలోచనలకు అండగా ప్రభుత్వం
- 'హోమా సీఎంఈ 2026' జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

దేశంలోనే హెల్త్ ఇన్నోవేషన్స్ కు ప్రధాన కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న ఐటీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాలు, స్టార్టప్‌ల సామర్థ్యాలను హెల్త్ కేర్ తో సమర్థవంతంగా అనుసంధానం చేసే కాంప్రహెన్సివ్ ఇన్నోవేషన్ ఎకో సిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు.

మల్లికార్జున ఖర్గేను కలిసిన మంత్రి వివేక్ వెంకటస్వామి

ఢిల్లీ, వెలుతురు సెప్టెంబర్ 21:

ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను శక్తి, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖర్గే ఆరోగ్య పరిస్థితిని మంత్రి అడిగి తెలుసుకున్నారు.తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై జరిగిన అనుచిత వ్యాఖ్యల అంశంపై ఖర్గే ఈ సందర్భంగా ఆరా తీశారు. అసెంబ్లీ సమావేశాల తీరు, రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, 22ఏ అంశం, ప్రజా సంక్షేమ పథకాల అమలు తదితర విషయాలపై వివేక్ వెంకటస్వామితో చర్చించారు.అలాగే ఎల్‌నినో కు సంబంధించిన అంశాలపై కూడా ఖర్గేతో చర్చ జరిగినట్లు వివేక్ వెంకటస్వామి తెలిపారు. రాష్ట్రానికి సంబంధించిన పలు

అంశాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు ఆయన వెల్లడించారు.

ఎన్నికలు జరగని 58 గ్రామపంచాయతీలకు రూ.33.62 కోట్ల నిధులు విడుదల

- మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

కోర్టు కేసులు, ఇతర అనివార్య కారణాల వల్ల గ్రామపంచాయతీ ఎన్నికలు జరగని 58 గ్రామపంచాయతీలకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఎన్నికలు జరగలేదన్న కారణంతో నిలిచిపోయిన కేంద్ర ఆర్థిక సంఘం నిధుల స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేసింది.గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగకపోవడం ఆయా గ్రామాల అభివృద్ధికి అడ్డంకిగా మారకూడదన్న ఉద్దేశంతో మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితి గ్రామపంచాయతీల తప్పు కాదని, అందువల్ల అభివృద్ధి నిధులు నిలిచిపోవడం వల్ల ప్రజలు నష్టపోకూడదని మంత్రి సీతక్క ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.మంత్రి సీతక్క చొరవతో తెలంగాణ ఆర్థిక శాఖ 58 గ్రామపంచాయతీలకు మొత్తం రూ.33,62,9000 నిధులను విడుదల చేసింది. విడుదలైన నిధులు ఆయా గ్రామపంచాయతీల ఖాతాల్లో జమ అయ్యాయి.ఎన్నికలు జరగలేదన్న కారణంతో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు అందకపోయినా, గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా నిధులు సమకూర్చింది.గ్రామపంచాయతీల పరిస్థితికి ఎన్నికలు జరగకపోవడం కారణం కాకూడదు.. ప్రజల అభివృద్ధి ఆగకూడదు అన్న ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 58 గ్రామపంచాయతీలకు ప్రయోజనం కలగనుంది. రాష్ట్ర ప్రభుత్వం

తరపున నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా ఆయా గ్రామ పంచాయతీలకు తన వాటాను విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు చేశారు.

సీతారామ ప్రాజెక్ట్ సత్తుపల్లి ట్రంక్ పనులను పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

సత్తుపల్లి వెలుతురు సెప్టెంబర్ 21:

సీతారామ ప్రాజెక్ట్ సత్తుపల్లి ట్రంక్ పనులను పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు,యాతాలకుంట టన్నెల్ పనులను పరిశీలించి అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,యాతాలకుంట టన్నెల్ పనులను పూర్తి చేసి సత్తుపల్లి ట్రంక్ కు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు గోదావరి జలాలను విడుదల చేయాలని అధికారులను ఆదేశించిన తుమ్మల, పనుల విషయంలో అలసత్వం

వహించవద్దు లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల.

తెలంగాణ ఉద్యమ సేవకుల కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక భరోసా

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 21:

లింగాల కేదారి 2026 సెప్టెంబర్ 9న ఆయన భార్య పుష్పలత సెప్టెంబర్ 10న విషాదకర ఘటనలో మృతి చెందారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి CMRF నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం మంజూరైంది. మంజూరైన మొత్తాన్ని అర్హులైన చట్టబద్ధ వారసులు, కుటుంబ సభ్యులకు అందించేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్‌ను అధికారులు ఆదేశించారు.

అదృశ్యమైన ఉద్యమకారుడి తల్లిదండ్రులకు రూ.5 లక్షలు

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో అదృశ్యమైన భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన మండల రాజు కుటుంబానికి కూడా ముఖ్యమంత్రి ఆర్థిక భరోసా కల్పించారు. మండల సమ్మిరెడ్డి కుమారుడు మండల రాజు (34) 2013 జూన్ 20న ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో అదృశ్యమయ్యారు.జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేసిన విజ్ఞప్తి మేరకు మండల రాజు కుటుంబ పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న ముఖ్యమంత్రి, ఆయన వృద్ధ తల్లిదండ్రులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.తెలంగాణ ఉద్యమంలో మండల రాజు చురుకుగా పాల్గొన్నారని, ఈ క్రమంలో అరెస్టై చర్లపల్లి కేంద్ర కారాగారంలో నిర్బంధించబడ్డారని, అనంతరం అదృశ్యమయ్యారని ఎమ్మెల్యే తన లేఖలో పేర్కొన్నారు. ఆయన తన వృద్ధ తల్లిదండ్రులకు ఏకైక కుమారుడని, ప్రస్తుతం వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యమైన కుటుంబాలకు అండగా నిలిచే మానవతా దృక్పథంతో మండల సమ్మిరెడ్డికి రూ.5 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

హెల్త్ ఇన్నోవేషన్స్ కేంద్రంగా తెలంగాణ

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న ఐటీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాలు, స్టార్టప్‌ల సామర్థ్యాలను హెల్త్ కేర్ తో సమర్థవంతంగా అనుసంధానం చేసే కాంప్రహెన్సివ్ ఇన్నోవేషన్ ఎకో సిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. టీ-హబ్ లో 'బియాండ్ నంబర్స్ – ప్రెసిషన్ ఫినోటైపింగ్ ఇన్ డయాబెటిస్ అండ్ మెటబాలిక్ కేర్' అనే అంశంపై 'హోమా సీఎంఈ 2026' పేరిట నిర్వహించిన జాతీయ సదస్సును ఆయన సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... తమ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు మెడిసిన్‌ను టెక్నాలజీతో మిళితం చేస్తున్నామన్నారు. మారుతున్న ఆధునిక జీవనశైలి కారణంగా డయాబెటిస్, ఇతర మెటబాలిక్ వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయన్నారు. వీటిని కేవలం సాంప్రదాయ వైద్య విధానాలతోనే కాకుండా, లైఫ్ స్టైల్ డేటాను విశ్లేషించడం ద్వారా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవకాశముందన్నారు. ఈ తరహా దీర్ఘకాలిక వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించాల్సిన అవసరముందన్నారు. ఆ దిశగా మరిన్ని నూతన ఆవిష్కరణలు రావాలన్నారు. రాబోయే రోజుల్లో హెల్త్ కేర్ రంగంలో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించే కొత్త ఆలోచనలకు తమ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు భరోసానిచ్చారు. ప్రజారోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు వైద్య నిపుణులు, పరిశోధకులు, సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా... ప్రముఖ వైద్యులు డా.ముద్దు సురేంద్ర నెహ్రూ రచించిన 'ది న్యూ పారాడైమ్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అలాగే... ప్రపంచంలోనే తొలి ఉచిత మెటబాలిక్ కాలిక్యులేటర్ యాప్ 'మెట్రిక్ ఎక్స్ ప్లోరర్'ను ప్రారంభించారు. 'ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్(పీవోసీ)' పేరిట ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి ఎంపిక చేసిన 50 మంది రోగులకు ఉచిత ప్రొటోకాల్‌ను అందించే కార్యక్రమానికి కూడా ఆయన శ్రీకారం చుట్టారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం: మంత్రి సీతక్క

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరంలో పాల్గొని, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ, అనంతరం తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడారని గుర్తు చేశారు.తెలంగాణ సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని మంత్రి సీతక్క అన్నారు. పదవులు, రాజకీయ ప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనాలకే ఆయన ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు.తెలంగాణ సాధన కోసం ఆయన చేసిన పోరాటం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మంత్రి అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషిని సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని తెలిపారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని మంత్రి సీతక్క అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క తో పాటు కూడా చైర్మన్ గుండు సుధారాణి, ఇతర పెద్దలు పాల్గొన్నారు.

రూ.813 కోట్ల పరిహారం తక్షణమే రైతులకు చేరాలి

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 21:

భూసేకరణ, పునరావాసం–పునర్వ్యవస్థీకరణకు ఇప్పటికే విడుదల చేసిన రూ.813 కోట్లను ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత రైతులకు అందించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. నిధులు విడుదలైనప్పటికీ అవి ప్రభుత్వ ఖాతాల్లోనే ఉండిపోవడం, మరోవైపు భూసేకరణ పూర్తికాక సాగునీటి ప్రాజెక్టులు నిలిచిపోవడం ఎంతమాత్రం సమంజసం కాదని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం–పునర్వ్యవస్థీకరణ పనులు, పరిహారం చెల్లింపుల పురోగతిపై సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ సుల్తానియా, భూసేకరణ కమిషనర్ శివకుమార్‌నాయుడు, జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఇప్పటివరకు భూసేకరణ, పునరావాసం–పునర్వ్యవస్థీకరణకు సంబంధించి రూ.3,101 కోట్ల విలువైన టోకెన్లు సమర్పించగా, ప్రభుత్వం రూ.2,504 కోట్లు విడుదల చేసినట్లు అధికారులు సమావేశంలో వివరించారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో చెల్లింపులకు పెండింగ్‌లో ఉన్న రూ.813 కోట్లలో రూ.502 కోట్లు భూసేకరణ అధికారుల వద్ద, మరో రూ.311 కోట్లు జిల్లా కలెక్టర్ల వద్ద ఉన్నట్లు తెలిపారు.ఈ పరిస్థితిపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు విడుదలైన తరువాత అవి తప్పనిసరిగా భూములు కోల్పోయిన రైతులకు చేరాలని స్పష్టం చేశారు. కలెక్టర్లు వ్యక్తిగతంగా చొరవ తీసుకొని రైతులతో సంప్రదింపులు జరపడంతోపాటు అవార్డుల ప్రక్రియను పూర్తి చేసి పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని ఆదేశించారు."ప్రభుత్వం విడుదల చేసిన డబ్బు భూములు కోల్పోయిన రైతులకు చేరాల్సిందే. ఏదైనా వాస్తవమైన కారణంతో చెల్లించడం సాధ్యం కాకపోతే, అందుకు గల కారణాన్ని స్పష్టంగా తెలియజేసి నిధులను తిరిగి ప్రభుత్వానికి పంపాలి. అంతేగానీ, నెలల తరబడి ఖాతాల్లో నిరుపయోగంగా ఉంచడానికి వీల్లేదు" అని మంత్రి స్పష్టం చేశారు.సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం, అటవీ అనుమతులకు సంబంధించిన అవసరాల కోసం 2026లో రూ.6 వేల కోట్లు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ప్రాధాన్య ప్రాజెక్టుల పనులు నిధుల కొరతతో ఆలస్యం కాకూడదన్న ఉద్దేశంతోనే ఈ మొత్తాన్ని నీటిపారుదల శాఖ సాధారణ బడ్జెట్‌కు అదనంగా సమకూరుస్తున్నట్లు తెలిపారు.

రైతుల పట్ల మానవీయంగా వ్యవహరించాలి

భూములు కోల్పోతున్న రైతుల పట్ల అధికారులు న్యాయబద్ధంగా, మానవీయంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. అవార్డులు జారీ చేసి, చెల్లింపులకు అన్ని ఏర్పాట్లు పూర్తయిన తరువాతే టోకెన్లు సమర్పించాలని స్పష్టం చేశారు."రైతుల భూములను తీసుకునే విషయంలో ప్రభుత్వం అన్యాయం చేయాలని కోరుకోవడం లేదు. చట్టపరమైన నిబంధనలు, నిర్దేశిత ప్రక్రియకు లోబడి సాధ్యమైనంత వరకు మార్కెట్ ధరలకు దగ్గరగా పరిహారం అందించాలి" అని మంత్రి పేర్కొన్నారు. అవార్డు ప్రకటించిన తరువాత కూడా పరిహారం చెల్లింపులు ఆలస్యమైన కేసుల్లో నిబంధనల ప్రకారం రైతులకు వడ్డీ చెల్లించాలని ఆదేశించారు. కోర్టు కేసులు, యాజమాన్య వివాదాల కారణంగా నిలిచిపోయిన భూసేకరణ కేసులన్నింటినీ ప్రత్యేకంగా నమోదు చేసి, అడ్వొకేట్ జనరల్‌తో చర్చించి వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలవారీగా సమస్యలపై సమీక్ష నల్గొండ, యాదాద్రి భువనగిరి, నారాయణపేట, సిద్దిపేట, వికారాబాద్, జగిత్యాల, హనుమకొండ తదితర జిల్లాల్లో భూసేకరణకు ఎదురవుతున్న సమస్యలను మంత్రి జిల్లాలవారీగా సమీక్షించారు.నల్గొండ జిల్లాలోని చింతపల్లి రిజర్వాయర్, పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఉదయసముద్రం, నెల్లికల్లు ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణలో జాప్యంపై ఆరా తీశారు. ముఖ్యంగా ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పూర్తయిన తరువాత దాని ప్రయోజనాలు రైతులకు అందాలంటే పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ భూసేకరణను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. "ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పూర్తయినా, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తికాకపోతే పెట్టిన పెట్టుబడికి ఆశించిన ప్రయోజనం దక్కదు" అని మంత్రి హెచ్చరించారు.భూసేకరణ ప్రక్రియలో రెండు, మూడు వారాల సమయాన్ని సాధారణ పరిపాలనా జాప్యంగా భావించవద్దని కలెక్టర్లకు సూచించారు. ప్రతి దశకు నిర్దిష్ట గడువు పెట్టుకొని సాధ్యమైనంత తక్కువ సమయంలో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.అనేక సాగునీటి ప్రాజెక్టుల ప్రధాన పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, పంపిణీ కాలువలు, అనుసంధాన పనులు, కొద్దిపాటి భూసేకరణ పెండింగ్‌లో ఉండటంతోనే వాటి ఫలాలు రైతులకు అందడం లేదని మంత్రి తెలిపారు. అందువల్ల భూసేకరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, చెల్లింపులకు కేసులు పూర్తిగా సిద్ధమైన తరువాతే నిధులను కోరాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఖాతాల్లో నిరుపయోగంగా ఉండకుండా జాగ్రత్త వహించాలని, ఆర్థిక వనరులను బాధ్యతాయుతంగా వినియోగించాలని ఆదేశించారు.

ధరణి, భూభారతి భూ అక్రమాలపై
హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి: బీజేపీ డిమాండ్

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 21, :

గత ప్రభుత్వం హయాంలో జరిగిన భూ అక్రమాలపై విచారణ జరిపిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా ఇప్పటివరకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోలేదని పేర్కొంది.బీఆర్ఎస్ నాయకుల ఫామ్‌హౌస్‌లు, కాంగ్రెస్ నాయకుల ఆస్తుల ముందు ఇరు పార్టీల నాయకులు పరస్పరం ఆరోపణలు చేసుకోవడం కేవలం రాజకీయ నాటకమేనని బీజేపీ అభిప్రాయపడింది. మీడియా ప్రకటనలు, గేట్ల ముందు ధర్నాలు చేయడం వల్ల ప్రజల ఆస్తులు తిరిగి రావని, నిజమైన చిత్తశుద్ధి ఉంటే న్యాయ విచారణకు ప్రభుత్వం సిద్ధం కావాలని కోరింది.రాష్ట్రంలో జరిగిన భూదందాలు, మాయమైన ప్రభుత్వ భూములు, ప్రజల ఆస్తులపై జరిగిన అక్రమాలు, విదేశాలకు తరలించారంటున్న సొమ్ముపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని బీజేపీ డిమాండ్ చేసింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వెంటనే లేఖ రాయాలని సూచించింది.ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున మాయమైనట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ, వాటిపై సమగ్ర విచారణ జరగకపోవడం ఆందోళనకరమని పార్టీ పేర్కొంది. నిషేధిత భూముల జాబితాలో చేర్చబడిన భూముల కారణంగా లక్షలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తమ సొంత భూములను అమ్ముకోలేక, రిజిస్ట్రేషన్లు చేయించుకోలేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపింది.ప్రజల భూములపై ప్రభుత్వానికి ఏ అధికారం ఉందో స్పష్టం చేయాలని, నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ కోరింది. సభలో గంటల తరబడి ప్రసంగాలు చేయడం కాకుండా, బాధిత ప్రజలకు స్పష్టమైన పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పరస్పరం సహకరించుకుంటూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయని బీజేపీ ఆరోపించింది. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలు, కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినీతి——రెండింటిపైనా సమగ్ర దర్యాప్తు జరగాలని పేర్కొంది.బీజేపీ వద్ద ఉన్న సమాచారాన్ని దేశంలోని దర్యాప్తు, నిఘా సంస్థలకు రాతపూర్వకంగా అందజేస్తామని పార్టీ ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు అంగీకరించకపోతే, న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పాటు ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యాలను గడపగడపకు వివరిస్తామని స్పష్టం చేసింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ప్రజలు ఉద్యోగాలు, న్యాయం, అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్నారని, కానీ గత మరియు ప్రస్తుత ప్రభుత్వాల విధానాల వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళ్లిందని బీజేపీ విమర్శించింది. రాష్ట్ర ఆర్థిక సంక్షోభానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే బాధ్యత వహించాలని డిమాండ్ చేసింది.

బీజేపీ ప్రధాన డిమాండ్లు

- **ధరణి, భూభారతి వ్యవస్థలపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలి.**
- **మాయమైనట్లు ఆరోపణలు ఉన్న లక్షల ఎకరాల భూములపై విచారణ జరపాలి.**
- **హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ ఏర్పాటు చేయాలి.**
- **నిషేధిత భూముల జాబితాలో ఉన్న ప్రజల ఆస్తుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి.**
- **భూ అక్రమాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.**
- **బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనల్లో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినీతిపై స్వతంత్ర దర్యాప్తు జరపాలి.**

పట్టణ పేదల సొంతింటి కలకు తొలి అడుగు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

హైదరాబాద్ మహానగరంలోని క్యూర్ పరిధిలో పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం రాయదుర్గంలోని మల్కం చెరువు సమీపంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ .. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ పేదలకు వారు నివసిస్తున్న ప్రాంతాలకు సాధ్యమైనంత దగ్గరలోనే సొంతింటిని అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు.పేదలను నగరానికి దూరంగా తరలించడం కాకుండా,ఇప్పటికే పలుచోట్ల టెండర్లు, అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో నిర్మాణ పనులు వేగం పుంజుకుంటాయని చెప్పారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలల్లో ఖరీదైన ప్రాంతాల్లోనే గౌరవంగా నివసించేలా ఇందిరమ్మ టవర్స్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. పేదవాడి సొంతింటి కలను కేవలం నాలుగు గోడలు, పైకప్పుతో పూర్తి చేయడం తమ ప్రభుత్వ లక్ష్యం కాదని, పేదవాడికి ఆత్మగౌరవంతో జీవించే చిరునామా ఇవ్వడమే లక్ష్యమని అన్నారు. హైదరాబాద్‌లో భూముల విలువ భారీగా ఉన్న ప్రాంతాల్లోనే పేదలకు ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఎకరం వందల కోట్ల విలువ చేసే ప్రాంతంలో పేద కుటుంబాలకు ఇల్లు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం వారికి భద్రత, భరోసా కల్పిస్తోందన్నారు. ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులకు 17 నుంచి 20 గజాల వరకు అన్‌డివైడెడ్ షేర్‌తో పాటు అపార్ట్‌మెంట్‌పై పూర్తి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని, సేల్ డీడ్‌ను రిజిస్ట్రేషన్ చార్జీలు లేకుండా అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ జోక్యానికి, పైరవీలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. లాటరీ విధానంలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని, ఎవరి సిఫార్సులు, ఒత్తిళ్లకు లొంగకుండా అర్హత ఆధారంగా ఎంపిక జరుగుతోందన్నారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు కూడా 'క్యూర్' ప్రాంతంలో లాటరీ ఎంపికలను పబ్లిక్‌గా ప్రకటించి, అభ్యంతరాలు స్వీకరించే విధానాన్ని అమలు చేస్తోందన్నారు.ప్రస్తుతం ఒక్కో నియోజకవర్గంలో తొలి విడతగా 480 ఇళ్ల చొప్పున నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, ఇప్పటికే పలుచోట్ల టెండర్లు, అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో నిర్మాణ పనులు వేగం పుంజుకుంటాయని చెప్పారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలల్లో తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నగర పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. "ఇక్కడ దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి పేద కుటుంబం నిరాశ చెందాల్సిన అవసరం లేదు. రెండో విడత, మూడో విడత, నాలుగో విడత, ఐదో విడతగా కూడా ఇళ్లు నిర్మిస్తాం. రాబోయే రెండున్నర సంవత్సరాల్లో 'క్యూర్' ప్రాంతంలో అర్హులైన పేదలకు దశలవారీగా ఇళ్లు అందిస్తాం" అని మంత్రి హామీ ఇచ్చారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి, వచ్చే బోనాల నాటికి ఇక్కడి నుంచే లబ్ధిదారులతో బోనాలు ఎత్తించే విధంగా నిర్మాణాలను వేగవంతం చేస్తామని అన్నారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, లబ్దిదారులు తమ ఇల్లు ఎలా కడుతున్నారో మీ కళ్ల ముందే మీరు చూసుకోవచ్చు.

వారానికి ఒకసారి వచ్చి నిర్మాణ పనులను పరిశీలించండి. నాణ్యతలో లోపం కనిపిస్తే అక్కడే ఉన్న అధికారులకు ఫిర్యాదు చేయండి. ఆ సమస్యను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.."ఇది ప్రభుత్వం ఇచ్చే ఒక గిఫ్ట్ కాదు.. మీ పిల్లలకు, మీ భవిష్యత్ తరాలకు మిగిలే ఆస్తి. రాయదుర్గం వంటి ప్రాంతంలో 'నాకూ ఒక సొంత అపార్ట్‌మెంట్ ఉంది' అని మీ పిల్లలు గర్వంగా చెప్పుకునేలా ఈ ఇంటిని కాపాడుకోండి" అని మంత్రి కోరారు.

గతంలో పేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పి నగరానికి 30–40 కిలోమీటర్ల దూరంలో నిర్మించిన విధానాలకు భిన్నంగా, కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నడిబొడ్డునే పేదలకు ఇళ్లు నిర్మిస్తోందని మంత్రి అన్నారు.

పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని కూడా రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడం సరికాదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పేదల ఇళ్ల విషయంలో ఇచ్చిన హామీలు, అమలు చేసిన పనులపై ప్రజలే నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శుభవార్త

- ప్రజాప్రతినిధుల విజ్ఞప్తుల తో
- నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు నిబంధనల సడలింపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 21 :

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించి, నిర్మాణంలో ఉన్న ఇళ్లకు నిధులు అందేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన అనేక విజ్ఞప్తులను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు సానుకూలంగా పరిగణనలోకి తీసుకుని, ఇప్పటికే నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా నిబంధనలను సడలిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల పోర్టల్‌లో ఇప్పటికే మంజూరై బేస్‌మెంట్ లేదా అంతకంటే పై స్థాయికి చేరుకున్న ఇళ్లకు L3 నుంచి L1 కేసులకు ఒకేసారి ప్రత్యేక అనుమతి (One-time Clearance) ఇస్తూ నిధుల విడుదలకు ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. ఈ ప్రత్యేక సడలింపు ఒక్కసారి మాత్రమే వర్తిస్తుందని, భవిష్యత్తులో L3 మంజూరులకు దీనిని ప్రాతిపదికగా పరిగణించ రాదని స్పష్టం చేశారు.ఈ నిర్ణయం వల్ల ఏర్పడే మొత్తం ఆర్థిక భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు.అదేవిధంగా ఇల్లు మంజూరైనప్పటికీ నిర్మాణం ప్రారంభం కాని వాటిని రద్దు చేసి అర్హులైన వారికి కేటాయించాలని నిర్ణయిం చినట్లు తెలిపారు.

జంతు సంక్షేమం, ప్రజా భద్రతకు ప్రాధాన్యత: మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

తెలంగాణ రాష్ట్ర జంతు సంక్షేమ బోర్డు రెండో బోర్డు తొలి సమావేశం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి వాకిటి శ్రీహరి అధ్యక్షతన జరిగింది.సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా వీధి కుక్కల నిర్వహణ, కుక్క కాట్ల నివారణ, ప్రజా భద్రత, జంతు సంక్షేమం తదితర అంశాలపై సమావేశంలో సమీక్షించారు.ఏబీసీ రూల్స్–2023 అమలు, ఏబీసీ కేంద్రాల బలోపేతం, ప్రమాదకర కుక్కల నిర్వహణ, జంతు సంరక్షణ కేంద్రాలు, అత్యవసర పశువైద్య సేవలను మెరుగుపరచడంపై చర్చించారు.చిన్నారులు, ప్రజలు, రహదారి భద్రతతో పాటు ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అదే సమయంలో జంతువుల పట్ల చట్టబద్ధమైన, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.పశుసంవర్ధక, మున్సిపల్, పంచాయతీరాజ్, వైద్యారోగ్య, విద్య, పోలీస్ శాఖలు, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.సమావేశంలో జయేష్ రంజన్ ఐఏఎస్, డా. కె. ఇలంబర్తి ఐఏఎస్, డా. బి. గోపీ ఐఏఎస్, ప్రొఫెసర్ జ్ఞానప్రకాశ్, దివ్య దేవరాజన్ ఐఏఎస్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (వైల్డ్‌లైఫ్) క్షితిజ, GHMC, CMC, MMC కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎవరెస్ట్ శిఖరం అధిరోహించనున్న ఔత్సాహిక పర్వతారోహకులకు అభినందించిన మంత్రి సీతక్క

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

ఆదివాసి కమ్యూనిటీ నుండి కోలాం, తోటి తెగల నుండి ఉన్న పర్వతారోహకులు. మడవి కన్ని బాయ్ (31), కాథ్లే ఆనంద్ రావు (23) ఎవరెస్ట్ యాత్ర ను త్వరలో ప్రారంభించనున్నారు. మడవి కన్ని బాయ్ గారు బీమంగోండి గ్రామం, కెరమెరి మండలం, ఆసిఫాబాద్ జిల్లా. కాథ్లే ఆనంద్ రావు దూపార్పేట గ్రామం, ఇచ్చోడా మండలం, ఆదిలాబాద్ జిల్లా. వారికి వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందించిన మంత్రి సీతక్క ఆదివాసి కమ్యూనిటీ ల నుండి ఉన్నత శిఖరాలకు ఎక్కడమే కాదు, ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

హౌతీలపై సౌదీ వైమానిక దాడులు

రియాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

యెమెన్‌లో హౌతీల ఆధీనంలోని ప్రాంతాలపై గత 24 గంటల్లో సౌదీ అరేబియా 28 వైమానిక దాడులు నిర్వహించినట్లు ఇరాన్ మద్దతు ఉన్న హౌతీ తిరుగుబాటుదారులు వెల్లడించారు. ఈ మేరకు పలు నివేదికలు పేర్కొన్నాయి. సౌదీ రాజధాని రియాద్‌పై హౌతీలు డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులతో దాడులు చేసిన మరుసటి రోజే ఈ వైమానిక దాడులు చోటుచేసుకున్నట్లు సమాచారం. దీంతో హౌతీలు, సౌదీ సైన్యం మధ్య పోరు మరింత తీవ్రరూపం దాల్చింది.ఈ నేపథ్యంలో అమెరికా విదేశాంగ శాఖ పశ్చిమాసియా ప్రాంతానికి భద్రతా హెచ్చరిక జారీ చేసినట్లు నివేదికలు తెలిపాయి. ప్రాంతీయ ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉండటంతో భద్రతా పరిస్థితిని నిశితంగా పరిశీలి స్తున్నట్లు పేర్కొంది.

పండుగ సీజన్‌లో 1,053 ప్రత్యేక రైళ్లు

న్యూఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 21:

రాబోయే పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని నిర్వహించేందుకు భారతీయ రైల్వే 1,053 ప్రత్యేక రైలు ట్రిప్పులను ప్రకటించింది. దుర్గాపూజ, దీపావళి, ఛఠ్ పూజ వంటి ప్రధాన పండుగల సందర్భంగా ఈ ప్రత్యేక రైళ్లను నడ పనున్నారు.అక్టోబర్ 1 నుంచి నవంబర్ 30 వరకు మొత్తం 61 రోజుల పాటు ఈ ప్రత్యేక రైలు సేవలు అందుబాటులో ఉంటాయి. 'ట్రెయిన్స్ ఆన్ డిమాండ్' (TOD) విధానంలో ఈ 1,053 ట్రిప్పులను నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.పండుగల సందర్భంగా ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అదనపు రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో ప్రయాణికులకు మరిన్ని ప్రయాణ సౌకర్యాలు, ఎంపికలు అందుబాటులోకి రానున్నాయి.

బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్‌కు మంచి స్పందన

- ఔత్సాహిక ఫిలిం మేకర్స్ విజ్ఞప్తి మేరకు అక్టోబర్ 2 వరకు గడువు పొడిగింపు
- జ్యూరీ కమిటీలతో సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్‌కు విశేష స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలో ఔత్సాహిక ఫిలిం మేకర్స్ విజ్ఞప్తి మేరకు పోటీలో పాల్గొనే గడువును అక్టోబర్ 2 వరకు పొడిగించారు. సోమవారం ఎఫ్‌డీసీ కార్యాలయంలో తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, ఎఫ్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. ముకుంద రెడ్డి, ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ కొండా రాజు, జ్యూరీ కమిటీ చైర్మన్ హరీష్ శంకర్ ఆధ్వర్యంలో అన్ని జ్యూరీ కమిటీల సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.యువతలోని సృజనాత్మక ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు, ఔత్సాహిక ఫిలిం మేకర్స్‌కు తమ ప్రతిభను చాటుకునేందుకు మరింత అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో గడువును పొడిగించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్, ఎఫ్‌డీసీ ఈడి. కిషోర్ బాబు, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, విమలక్క, కాసర్ల శ్యామ్, పొన్నం రవిచంద్ర, అనిల్ జీలా ఇతర జ్యూరీ సభ్యులు పాల్గొన్నారు.

జూరాల నీటి సమస్యకు గత ప్రభుత్వ వైఫల్యాలే కారణం: మంత్రి జూపల్లి

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 21:

జూరాల ఆయకట్టు కింద ప్రస్తుతం నెలకొన్న నీటి ఎద్దడి పరిస్థితికి గత ప్రభుత్వ హయాంలో సరైన నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచకపోవడమే ప్రధాన కారణమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం సీఎల్పీ మీడియా సెంటర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.శ్రీశైలం నుంచి ఇప్పటివరకు నాగార్జునసాగర్‌కు నేరుగా నీటిని విడుదల చేయలేదని, విద్యుత్ ఉత్పత్తి ద్వారా మాత్రమే కొంత నీరు సాగర్‌కు చేరిందని మంత్రి తెలిపారు. జూరాలకు ప్రస్తుతం 300 క్యూసెక్కుల నీరు కూడా రావడం లేదన్నారు. జూరాలలో సుమారు 3 టీఎంసీల మేర పూడిక ఉండటంతో పాటు మరో 2 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాల కోసం నిల్వ చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు.

రిజర్వాయర్ల నిర్మాణంపై ప్రశ్నలు

5.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే విధంగా జూరాల వద్ద అదనపు రిజర్వాయర్ ఎందుకు నిర్మించలేదని జూపల్లి ప్రశ్నించారు. గత ప్రభుత్వం గట్టు వద్ద 20 టీఎంసీల రిజర్వాయర్ నిర్మిస్తామని ప్రకటించినప్పటికీ, దానికి అనుగుణంగా పనులు చేపట్టలేదని విమర్శించారు. కాళేశ్వరం నీటిని ఎర్రవల్లికి తీసుకువచ్చిన ప్రభుత్వం గట్టు రిజర్వాయర్‌ను ఎందుకు నిర్మించలేకపోయిందని ప్రశ్నించారు.ప్రస్తుత ప్రభుత్వం 15 టీఎంసీల సామర్థ్యంతో గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి జీవో జారీ చేసి, మంజూరు చేసిందని తెలిపారు. వచ్చే సీజన్ లో నీటి ఎద్దడి లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

పాలమూరు ప్రాజెక్టులపై గత ప్రభుత్వంపై విమర్శలు

2018 ఎన్నికల సభలో జూరాల, భీమా ఆయకట్టుకు సింగోటం రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకువస్తామని ప్రకటించినప్పటికీ, ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మంత్రి ఆరోపించారు. కల్వకుర్తి, భీమా, నెట్టంపాడు, కోయిల్‌సాగర్ వంటి ప్రాజెక్టులు గతంలో ప్రారంభమైనప్పటికీ వాటిని పూర్తి స్థాయిలో ముందుకు తీసుకెళ్లడంలో గత ప్రభుత్వం విఫలమైందన్నారు.పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేశామని గత ప్రభుత్వం చెప్పిందని, అయితే నార్లాపూర్ పంపుల పూర్తి స్థాయి కార్యకలాపాలకు ఇంకా సమయం పట్టిందని తెలిపారు. ప్రాజెక్టు ద్వారా 7 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నామంటూ చేస్తున్న ప్రచారంపై మంత్రి అభ్యంతరం వ్యక్తం చేశారు.

కృష్ణా జలాల వినియోగంపై విమర్శలు

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను పూర్తిస్థాయిలో వినియోగించుకోలేదని జూపల్లి ఆరోపించారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంపు, రాయలసీమ ఎత్తిపోతల, ముచ్చుమర్రి, సుజల స్రవంతి వంటి ప్రాజెక్టుల విషయంలో ముందడుగు పడిందన్నారు.ఆల్మట్టి ఎత్తు పెంపు అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం 1997లోనే సుప్రీంకోర్టును ఆశ్రయించి స్టే తీసుకువచ్చిందని, న్యాయపరమైన పోరాటం ఇప్పటికీ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. నీటి కేటాయింపుల విషయంలో తెలంగాణ ప్రయోజనాలపై తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత

ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని రైతులను ముందుగానే అప్రమత్తం చేశామని మంత్రి తెలిపారు. ఆరుతడి పంటలు వేసుకోవాలని పలుమార్లు సూచించినట్లు చెప్పారు. కర్ణాటక ముఖ్యమంత్రితో మాట్లాడేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, వర్షాకాలం ఇంకా ఉండటంతో ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి మరింత నీరు వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రస్తుత నీటిని పొదుపుగా వినియోగిస్తూ భవిష్యత్ తాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎల్‌నినో, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు అదనంగా రూ.20 వేల కోట్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు.

రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో 19,543 మెగావాట్లకు చేరిందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గరిష్ట డిమాండ్ 15,497 మెగావాట్లుగా ఉండేదన్నారు. వర్షాభావం కారణంగా హైడల్ విద్యుత్ ఉత్పత్తి తగ్గినప్పటికీ, డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ కొనుగోలు చేసి సరఫరా చేస్తున్నామని చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ సంస్థలపై ఆర్థిక భారం పెరిగిందని, మిషన్ భగీరథకు సంబంధించిన విద్యుత్ బిల్లుల చెల్లింపుల్లో సమస్యలు ఉన్నాయని మంత్రి ఆరోపించారు.

కేంద్రం నుంచి నిధులు, జాతీయ హోదా కోసం డిమాండ్

పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని కోరామని జూపల్లి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కోరిన రూ.20 వేల కోట్లను కేంద్రం నుంచి వచ్చేలా బీజేపీ నాయకులు చొరవ చూపాలని కోరారు. జాతీయ హోదా సాధించే విషయంలో కూడా కేంద్రంపై ఒత్తిడి తేవాలని అన్నారు. జూరాలలో అందుబాటులో ఉన్న నీటిని మొత్తం విడుదల చేస్తే భవిష్యత్‌లో తాగునీటి అవసరాలు ఎలా తీర్చగలమని మంత్రి ప్రశ్నించారు. రైతులను నష్టపర్చాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు.నీటి సమస్యను రాజకీయంగా ఉపయోగించకుండా రైతుల్లో మనోధైర్యం పెంచేలా ప్రతిపక్షాలు వ్యవహరించాలని జూపల్లి సూచించారు. శాంతిభద్రతలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నీటి నిర్వహణపై ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తుందని తెలిపారు.

జల రంగంలో సహకారం: ఉమ్మడి చర్యకు భారత్ పిలుపు

-శ్రీ సీఆర్ పాటిల్

ఇతర వనరులు చేయలేని విధంగా నీరు మనల్ని అనుసంధానిస్తుంది. నదులు పరిపాలనా పరిధులను పట్టించుకోవు. భూగర్భ జలాలు అనేక సమాజాల మనుగడకు తోడ్పడతాయి. ఈ రోజు కురిసిన వర్షం రేపు తాగునీరుగా, సాగునీటి వనరుగా, భూగర్భ జలంగా లేదా నదీ ప్రవాహంగా మారుతుంది. ఇది ఉమ్మడి వనరైన నీటిని భవిష్యత్తు తరాల కోసం సంరక్షించాల్సిన బాధ్యత అందరికీ ఉందనే సరళమైన, అతి ముఖ్యమైన సూత్రాన్ని తెలియజేస్తోంది. ఈ స్ఫూర్తితోనే 2026 సెప్టెంబర్ 22 నుంచి 26 వరకు న్యూఢిల్లీలో జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగే తొమ్మిదో ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వారోత్సవానికి భారత్ స్వాగతం పలుకుతోంది.

వాతావరణ మార్పుల కారణంగా జలచక్రం అనూహ్యంగా మారుతున్న తరుణంలో "వాతావరణ మార్పులను తట్టుకోగల జల యాజమాన్యం" పేరుతో నిర్ణయించిన ఈ కార్యక్రమ ఇతివృత్తం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వారోత్సవం ఓ సదస్సుగా మాత్రమే తన పరిధిని కుదించుకోలేదు. ఇది ప్రభుత్వాలు, నిపుణులు, పరిశ్రమలు, సమాజాలు, అంతర్జాతీయ భాగస్వాములు తమ అనుభవాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆలోచనలను పంచుకొనే, భవిష్యత్తు కోసం భాగస్వామ్యాలను ఏర్పాటు చేసుకొనే వేదికగా మారింది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రతిపాదించిన, ఇటీవలే నిర్వహించిన జలవనరులపై శాఖాపరమైన సదస్సు అందించిన స్ఫూర్తిని, అనుభవాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఈ కార్యక్రమం లక్ష్యంగా నిర్దేశించుకుంది. దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్లపై ఆ సదస్సులో చర్చించాయి. అనుభవాలను పంచుకుని, భవిష్యత్ కార్యాచరణను గుర్తించాయి. జల, పారిశుద్ధ్య సంబంధిత కార్యక్రమాలను విస్తృత స్థాయిలో అమలు చేసిన అనుభవాన్ని భారత్ ఈ చర్చలకు అందిస్తోంది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో జల్ జీవన్ మిషన్ ద్వారా కుళాయి నీరు పొందుతున్న గ్రామీణ కుటుంబాల సంఖ్య 15.9 కోట్లకు పైగా చేరుకుంది. 2019లో ఈ సంఖ్య 3.23 కోట్లు మాత్రమే. నీటి సరఫరా మౌలిక వసతులను విశ్వసనీయమైన ప్రజా సేవా పంపిణీ వ్యవస్థలుగా మార్చడంపై జల్ జీవన్ మిషన్ 2.0 దృష్టి సారించింది. గ్రామీణ నీటి సేవల నిర్వహణ, పర్యవేక్షణ కోసం గ్రామ పంచాయతీలు, వాటి పరిధిలోని గ్రామ నీటి, పారిశుద్ధ్య కమిటీ (వీడబ్ల్యూఎస్‌సీ)లు స్థానిక సూక్ష్మ వ్యవస్థలుగా బలోపేతమవుతున్నాయి. గ్రామ పంచాయతీల నేతృత్వంలో డిజిటల్ విధానంలో తాగునీటి సేవల పనితీరును అంచనా వేసే కార్యక్రమమే జల సేవా ఆంకలన్. ఇది మౌలిక వసతుల కల్పన నుంచి పటిష్టమైన సేవా పంపిణీ దిశగా తీసుకువచ్చిన నిర్ణయాత్మక మార్పును సూచిస్తుంది. గ్రామాల్లో క్రమం తప్పని, తగినంత, నాణ్యమైన, పటిష్టమైన తాగు నీటి సరఫరాను పర్యవేక్షించడంలో జన్ భాగీదారీ కార్యక్రమం గ్రామ పంచాయతీలను, గ్రామ సంస్థలను హర్ ఘర్ జల్ (హెచ్‌జీజే) కీలకంగా మార్చింది.

మురుగునీటి పారుదల సౌకర్యాలను, కాలుష్య నివారణ కార్యక్రమాలను పర్యావరణ పునరుద్ధరణ, జీవ వైవిధ్య పరిరక్షణ, ప్రజా భాగస్వామ్యాన్ని మేళవించి గంగానది, దాని ఉపనదులను పునరుజ్జీవింప చేసే సమగ్ర విధానాన్ని నమామి గంగే కార్యక్రమం ద్వారా భారత్ స్వీకరించింది. ఈ కార్యక్రమం ద్వారా 527కు పైగా ప్రాజెక్టులు మంజూరైతే, 367 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. దీని ఫలితంగా 4,263 ఎంఎల్‌డీల మురుగు నీటి శుద్ధి సామర్థ్యం అందుబాటులోకి వచ్చింది. గ్రామీణ కార్యక్రమం... స్వచ్ఛ భారత్ మిషన్ కూడా అంతే ముఖ్యమైన పాఠాన్ని నేర్పుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మితమయ్యాయి. ఇది మౌలిక సదుపాయాల కల్పనతో పాటు మన తల్లులు, సోదరీమణుల ఆత్మగౌరవాన్ని కాపాడింది. అలాగే అలవాట్లలో మార్పులను తీసుకువచ్చింది. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణలో ఈ కార్యక్రమం రెండో దశ దృష్టి సారించింది. గృహ, సామాజిక స్థాయిల్లో మురుగు నీటి నిర్వహణ కోసం అనేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాలన్నింటినీ అనుసంధానిస్తున్న ఒకే అంశం — జన భాగీదారీ. లబ్ధిదారుల నుంచి భాగస్వాముల స్థాయికి ప్రజలు మారినప్పుడే ప్రభుత్వ విధానాలు మరింత బలోపేతమవుతాయనే విశ్వాసాన్ని ఇది అందిస్తుంది. మా జల సంరక్షణ చర్యలకు కూడా ఇదే విధానం మార్గనిర్దేశం అందిస్తోంది. జల సంరక్షణను ప్రభుత్వ కార్యక్రమంగా మాత్రమే కాకుండా జల సంచాయ్ జన భాగీదారీ, క్యాచ్ ది రెయిన్ లాంటి కార్యక్రమాల ద్వారా ఓ అలవాటుగా, ప్రజా ఉద్యమంగా మార్చడమే మా లక్ష్యం. వాతావరణ మార్పులను తట్టుకోగలిగిన నీటి నిర్వహణ పట్ల స్థానికంగా అవగాహన పెరగాలి. దానిని స్వీకరించి, కొనసాగించాలి. ఇటీవలే క్యాచ్ ది రెయిన్ గీతాన్ని విడుదల చేశాం. జల సమస్యలకు ఒకే రకమైన పరిష్కారం ఉండదని భారత్ అనుభవం చెబుతోంది. వర్షాభావ ప్రాంతాలతో పోలిస్తే హిమాలయ రాష్ట్రాల అవసరాలు వేరుగా ఉంటాయి. అదేవిధంగా పెరుగుతున్న నగర అవసరాలు గ్రామీణ సమాజాలకు భిన్నంగా ఉంటాయి. ఈ వైవిధ్యమే భూగర్భ జలాల పునరుద్ధరణ, నీటిపారుదల సామర్థ్యం, తాగునీటి వ్యవస్థల సామాజిక నిర్వహణ, మురుగునీటి పునర్వినియోగంలో మన రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు అపార అనుభవాన్ని అందించింది. ఇలాంటి అనుభవాలను పంచుకున్నప్పుడే స్థానికంగా విజయవంతమైన పరిష్కారాలు సుదూరాలకు కూడా విస్తరిస్తాయి. ఇదే సూత్రం అంతర్జాతీయంగానూ వర్తిస్తుంది. నీటి భద్రతకు సంబంధించిన అన్ని పరిష్కారాలూ ఏ దేశానికీ తెలియవు. అలాగే ప్రతి దేశం నుంచి ఏదో ఒక అంశాన్ని నేర్చుకోవచ్చు. అందుకే ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వారోత్సవం నిర్దేశించడానికి మాత్రమే పరిమితం కాకుండా భాగస్వామ్యానికి ప్రాధాన్యమిస్తుంది. సుస్థిరమైన నీటి నిర్వహణ, సాంకేతిక పరిజ్ఞానం, నిధుల సమీకరణ, వాతావరణ ముప్పు నిర్వహణకు సంబంధించిన అంశాల్లో ప్రపంచ అనుభవాలను తన అనుభవాలతో మేళవించి భారత్ చర్చిస్తోంది. నీటి నిర్వహణను ఎవరికి వారు విడివిడిగా చేపట్టలేరు. ఆహార భద్రత, ప్రజారోగ్యం, జీవనోపాధి, పర్యావరణ భద్రత, సుస్థిరాభివృద్ధి నుంచి నీటి భద్రత విడదీయలేని అంశంగా ఉంది. అందుకే నదీ పరివాహక ప్రాంతం, భూగర్భ జల నిర్వహణ, వ్యర్థ జలాల పునర్వినియోగం, నీటి వినియోగ సామర్థ్యం, ముందస్తు అంచనాలు, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, పర్యావరణ పరిరక్షణ కోసం కనీస నీటి ప్రవాహాలపై ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వారోత్సవంలో చర్చిస్తారు. ఈ మార్పులో సాంకేతికత ముఖ్యమైన ఓ భాగం. నీటి లభ్యత ఎలా మారుతుందో అర్థం చేసుకోవడానికి, ముందుగానే ప్రమాదాలను అంచనా వేయడానికి, సామర్థ్యాన్ని మెరుగుపరిచేలా మెరుగైన డేటా, నమూనాలు, డిజిటల్ వ్యవస్థలు మనకు సాయం అందిస్తాయి. అయితే, ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, సమాజాలు మెరుగైన నిర్ణయాలు తీసుకునేందుకు వీలు కల్పించినప్పుడే సాంకేతికత విలువ పెరుగుతుంది. అందుకే వృత్తి నిపుణులు, అంకుర సంస్థలు, యువత భాగస్వామ్యం కీలకం. జేజేఎం సంస్థాగత సంస్కరణలో భాగంగా తీసుకొచ్చిన సుజలామ్ భారత్ డిజిటల్ వ్యవస్థ... ప్రణాళిక రూపకల్పన, వనరుల పరిరక్షణ, పనితీరు పర్యవేక్షణ, ప్రజాకేంద్రక పరిపాలన కోసం డేటాను, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా ఉపయోగించుకుంటోంది. పటిష్టమైన, విశ్వసనీయమైన, భవిష్యత్తు అవసరాలకు తగిన నీటి వ్యవస్థలను సిద్ధం చేయడంలో భారతదేశ చిత్తశుద్ధిని మౌలిక వసతుల కల్పన నుంచి కచ్చితమైన సేవలను అందించే దిశగా వస్తున్న ఈ మార్పు ప్రతిబింబిస్తోంది. సవాళ్లకు అనుగుణంగానే ఆర్థిక కేటాయింపులు కూడా మారాలి. ప్రభుత్వ ప్రాథమిక పెట్టుబడి ఉన్నప్పటికీ వాతావరణ మార్పులను తట్టుకోగలిగిన నీటి సౌకర్యాలకు అవసరమైన నిధులను సమీకరించేందుకు వినూత్న ఆర్థిక వనరుల కల్పన, బాధ్యతాయుతమైన ప్రైవేటు భాగస్వామ్యం, ఒప్పందాల అవసరం పెరుగుతోంది. వీటికి ప్రజా ప్రయోజనమే పరమావధి కావాలి. అదే సమయంలో కాలుష్య రహిత నదులు, చిత్తడి నేలలు, భూగర్భ జల వనరులు, పర్యావరణ వ్యవస్థలు కూడా నీటి మౌలిక వసతుల్లో భాగంగా ఉన్నాయి. వాతావరణ మార్పులు కారణంగా వర్షపాతంలో అనిశ్చితి, అతి భారీ వర్షాలు, దీర్ఘకాల వర్షాభావ పరిస్థితులు, వరదలు, భూగర్భ జలాలపై ఒత్తిడి లాంటివి ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో సుస్థిరమైన వనరులు, మెరుగైన శాస్త్రీయ విధానాలు, ముందస్తు అంచనాలు, పరిస్థితులకు అనువుగా ఉండే మౌలిక వసతులు, బలమైన సంస్థలు, అవగాహనతో కూడిన సమాజాలు అవసరం. నాయకత్వం, సైన్స్, అమలు, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక వనరులు, ప్రజా భాగస్వామ్యాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడమే ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వీక్ ప్రధానోద్దేశం. భారతదేశ నీటి అనుభవానికీ, ప్రపంచ జల విజ్ఞానానికీ సెప్టెంబర్ 22 నుంచి 26 వరకు భారత్ మండపం వేదికగా మారనుంది. విస్తృత స్థాయిలో అమలు చేసిన పథకాల నుంచి నేర్చుకున్న వాటిని పంచుకునేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. అలాగే ఇతరుల అనుభవాలను విని, నేర్చుకోనేందుకూ సన్నద్ధమై ఉన్నాం. వాతా వరణ మార్పుల కారణంగా జలచక్రం మరింత అనిశ్చితంగా మారవచ్చు. కానీ మన స్పందన అనిశ్చితంగా ఉండ కూడదు. ఇది సమష్టిగా, శాస్త్రీయంగా, సమ గ్రంగా, సుస్థిరంగా ఉండాలి. నీరుమ నందరినీ అనుసంధానిస్తోంది. దాని భవిష్యత్తు బాధ్యత ప్రభుత్వా నిదో లేమ నందరం కలసి భవిష్యత్తు తరాల కోసం ప్రతి నీటి చుక్కను పొదుపు చేయాలి. అలాగే 2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలనే ప్రధానమంత్రి లక్ష్యాన్ని సాధించడంలో మన వంతు సహకారం అందించాలి.

(రచయిత కేంద్ర జలశక్తిశాఖా మంత్రి)

వెయ్యి రోజుల ప్రజాపాలనా? వెయ్యి రోజుల ప్రచారమా?

పాపని నాగరాజు (సత్యశోధక మహాసభ), 9948872190

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం తన విజయాలను పెద్ద జాబితాగా ప్రజల ముందుంచుతోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతుభరోసా, గృహజ్యోతి, రూ.500కే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సహాయం, కులగణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం బిల్లులు, ఎస్సీ వర్గీకరణ, వేలాది ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, పెట్టుబడులు, పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి వంటి కార్యక్రమాలను ప్రభుత్వం తన పాలనా విజయాలుగా చెబుతోంది.పథకాలు అమలు చేయడం ప్రభుత్వ బాధ్యతే. వాటి వల్ల ప్రజలకు కొంత ఉపశమనం కలగడం కూడా వాస్తవమే. కానీ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం చెప్పుకునే విజయాలకంటే, ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పే అసలు కొలమానం. అందుకే వెయ్యి రోజుల సందర్భంగా మరో ప్రశ్న కూడా వేయాలి."ప్రభుత్వం ఎన్ని పథకాలు ప్రకటించింది?" అన్నది ఒక లెక్క. "ఆ పథకాల వల్ల ప్రజల జీవితాల్లో ఎంత మార్పు వచ్చింది?" అన్నదే అసలు ప్రజా లెక్క.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఈ ప్రభుత్వంలోని ముఖ్యమైన సంక్షేమ చర్యల్లో ఒకటి. అయితే దీనిని కేవలం "మహిళల ప్రయాణ ఖర్చు తగ్గింది" అనే కోణంలో చూడటం సరిపోదు. ఒక మహిళకు ఉచితంగా ప్రయాణించే అవకాశం పెరిగితే, ఆమె ఉద్యోగం కోసం ఎక్కువ దూరం వెళ్లగలదా? పిల్లల చదువు, ఆరోగ్యం, మార్కెట్, ఉపాధి అవకాశాల కోసం స్వేచ్ఛగా ప్రయాణించగలదా? కుటుంబ ఆదా యంలో ఆమె భాగస్వామ్యం పెరుగుతుందా? ఆమె నిర్ణయాధికారం బలపడుతుందా? అనే అంశాలను కూ డా కొలవాలి."మహిళలకు ఉచిత ప్రయాణం"ను కేవ లం సంక్షేమ పథకంగా కాకుండా, మహిళల సామా జి క-ఆర్థిక సాధికారతకు, కుటుంబ ఆర్థిక వృద్ధికి దోహదపడే

పాపని నాగరాజు (సత్యశోధక మహాసభ), 9948872190

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రంగారెడ్డి జిల్లా నూతన డీసీసీ అధ్యక్షురాలు పారిజాత నరసింహారెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన పారిజాత నరసింహారెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా నియమితులైన నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని ఆమె మర్యాదపూర్వకంగా కలిసి తన నియామకంపై ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన డీసీసీ అధ్యక్షురాలిగా నియమితులైన పారిజాత నరసింహారెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్ పార్టీని జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు.

భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

- **గణనాథుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్..**

కూకట్ పల్లి సెప్టెంబర్ 21 వెలుతురు:

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గాయత్రి నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థించారు. పర్వత్ నగర్, టీమ్ శక్తి సేన–తులసి నగర్, గాయత్రి నగర్, ఇండోర్ షటిల్ కోర్టు సమీపంలోని పర్వత్ నగర్, శ్రీ చైతన్య స్కూల్ రోడ్ నంబర్–9, శ్రీ వివేకానంద నగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆయన సందర్శించారు. ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడి ఉత్సవాల నిర్వహణ, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలను 14 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో, ఉల్లాసంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. గణనాథుని ఆశీస్సులతో కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, క్షేమంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చే ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుకలని పేర్కొంటూ, భక్తిశ్రద్ధలతో పాటు సోదరభావం, ఐక్యత, సేవా స్ఫూర్తితో ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులను అభినందించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. భక్తులతో కలిసి ప్రసాదం స్వీకరించి, ఉత్సవ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆరుట్లలో యువ చైతన్య యూత్
గణనాథుడి మడపంలో అన్నదాన కార్యక్రమం

- **అన్నదాన దాత గ్రామ సర్పంచ్ మానిపాటి శోభకుమార్**
- **గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదాన ప్రసాదం వడ్డించిన గ్రామసర్పంచ్ మానిపాటి శోభకుమార్**

మంచాల వెలుతురు సెప్టెంబర్ 21:

మంచాల మండలం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భాగంగా ఆరుట్ల గ్రామంలో ఆదివారం రాత్రి యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని మండపంలో ప్రత్యేక పూజలు చేసి నఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభాకుమార్ కుటుంబసభ్యులు గ్రామ పంచా యతీ పాలకమండలి అనంతరం అన్నదానదాత గ్రామసర్పంచ్ మానిపాటి శోభా కుమార్ భక్తు లకు అన్నప్రసాదం వడ్డించారు యువ చైతన్య యూత్ వినాయక మండపంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న గ్రామసర్పంచ్ ను

పెద్దలను యూత్ సభ్యులు శాలువలతో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ ప్రజాగలం దామర భూపాల్ ఉపసర్పంచ్ నుకంరాజు ముదిరాజ్ వార్డు సభ్యులు మంద మాధవి మోహన్ రెడ్డిమంకు మమత వినోద్ పు న్నం రాము మాదుగుల బాలమని కృష్ణ గౌడ్ మొర్రిపద్మ ఐలయ్య.లాలాగరి మణెమ్మ సాతిరి సత్యం యువచైతన్య యూత్ సభ్యులు మానిపాటి వెంకటేష్ మహేష్ గౌడ్ అంజయ్య భాస్కర్ గ ణేష్ శ్రీనివాస్ మల్లేష్ శేఖర్ మధు గ్రామపెద్దలు వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు

- **అన్నదానంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు..**

కూకట్ పల్లి సెప్టెంబర్ 21 వెలుతురు:

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా వివేకానంద నగర్ డివిజన్ లోని వెంకటేశ్వర నగర్ వీకర్ సెక్షన్ కాలనీ, ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని పీజేఆర్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు సందర్శించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం సీనియర్ నాయకులు ఎర్రవెల్లి సతీష్ రావుతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

పాండు బస్తిలో గణనాథుని ఆశీస్సులు తీసుకున్న గుబ్బల లక్ష్మీనారాయణ

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) సెప్టెంబర్ 21:

సుభాష్ నగర్ డివిజన్ 130 సాయిబాబా నగర్ పాండు బస్తి శ్రీ లంబోదర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొని గణేష్ మండపం వద్ద ఆ గణనాథుని ఆశీస్సులు తీసుకున్న సీనియర్ BRS నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ. ఈ కార్యక్రమంలో నీలవేణి, s.వరల క్ష్మి,లక్ష్మి, అనురాధ,వరలక్ష్మి, భాగ్యలక్ష్మి,పార్వతి, వెంకటలక్ష్మి,రాజు,శ్రీను, అర్జున్, వెంకటరమణ, లక్ష్మణ్, సింహాద్రి, అక్షయ పాల్గొన్నారు.

వినాయక నవరాత్రి అన్నసమారాధనలో జనసేన నాయకులు

- **ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నేమూరి శంకర్ గౌడ్, ముమ్మారెడ్డి ప్రేమకుమార్**

కూకట్ పల్లి సెప్టెంబర్ 21 వెలుతురు:

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గం ఫతేనగర్‌లో జనసేన నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. జనసేన నాయకుడు బోగాది వెంకటేశ్వర్ రావు ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర జనసేన ఇన్‌చార్జ్ నేమూరి శంకర్ గౌడ్, కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి నెలకొనాలని వారు ప్రార్థించారు. అనంతరం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో నాయకులు భక్తులతో కలిసి పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.ఈ

కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, భరత్ గౌడ్, స్వాతి గౌడ్‌తో పాటు స్థానిక బస్తీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంచాల మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

- **ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజా సంఘాల నాయకులు కంబాలపల్లి భాస్కర్**

మంచాల వెలుతురు సెప్టెంబర్ 21:

మంచాల మండలం కేంద్రంలో మంచాల మండలాన్ని కరువు ప్రాంతం మండలంలో ప్రకటించా లని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భా స్కర్ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అధికారివసంతలక్ష్మికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా కంబాలపల్లి భాస్కర్ మాట్లాడుతూమంచాల మండ లాన్ని కరువుమండలంగా ప్రకటించాలని కోరుతున్నాం వర్షాలు లేక రైతులు కూలీలు అనేక ఇ బ్బందులుగురవుతున్నారు పశువులకు మేతలేక గొర్రెలు మేకలు ఆవులు వర్షాలు లేకపోవడం మూలంగా మేయడానికి మేతలేదు వేసిన కొన్ని పంటలు వర్షాలు లేకపో వడం వలన ఎండిపో తున్నాయి ప్రభుత్వం మంచాల మండలాన్నికరువు మండల ప్రాంతంగా ప్రకటించి కరువు సహ కార చర్యలు చేపట్టి రైతులు ఆదుకొని వేసిన పంటలకు కూడా నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో పాల్గొన్న నాయకులు లింగంపల్లి వార్డు స భ్యులు దంచుక బిక్షపతి ఆరుట్ల వార్డుసభ్యుడు అనంగళ్ళ జగన్నాథం ఆకారం కృష్ణ జోగురాజు తిందాం బిక్షపతి చెరుకు రమేష్ బూడిది రమేష్ శ్రీరామ్ హను మంతు కొంకాళి కృష్ణ గడ్డం దిలీ ప్ జోగు సుదర్శన్ జోగు గాలయ్య కొంకాని బిక్షపతి కొంకాని కృష్ణ పార్వతి శ్రీశైలం పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలు ఐక్యతకు నిదర్శనం

- **యువత భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలి: డా. సత్యం శ్రీరంగం**

కూకట్ పల్లి సెప్టెంబర్ 21 వెలుతురు:

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానం చేయడం మహోన్నతమైన సేవ అని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆయన సందర్శించారు. శేఖర్ గజానంద్, అశోక్ ముదిరాజ్, తూము కొండల్ రావు, శేఖర్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి తదితరులు, ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆయా మండపాలకు చేరుకున్న ఆయన బొజ్జ గణపయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆయా వినాయక మండపాల వద్ద ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ఆయన ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎదురయ్యే విఘ్నాలన్నీ తొలగిపోయి రాష్ట్రం మరింత ప్రగతి పథంలో ముందుకు సాగాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. సకల సంకల్పాలకు విఘ్నాలు తొలగించి, ప్రతి ఒక్కరి అడుగులు విజయబాటలో సాగేందుకు జ్ఞానం, ధైర్యం, సత్ప్రవర్తన

ప్రసాదించాలని విఘ్నేశ్వరుడిని కోరుకున్నట్లు చెప్పారు. వినాయక ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావానికి నిదర్శనంగా నిలుస్తాయని పేర్కొన్న ఆయన, యువత భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు. భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు గోపిశెట్టి రాఘవేందర్, ఏ, బి బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, తూము వేణు, తూము సంతోష్, సాధు ప్రతాప్ రెడ్డి, సతీష్ గౌడ్, మొయినుద్దీన్, సుంకన్న, ఎడ్ల ప్రభాకర్, రాము గౌడ్, విట్టల్ రెడ్డి, సచిన్, మల్లేష్ యాదవ్, కర్క పెంటయ్య, కొండల్ రెడ్డి, కుమార్ యాదవ్, కనకయ్య ముదిరాజ్‌తో పాటు యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యక్తి నిర్మాణంతోనే సమాజ నిర్మాణం సాధ్యం

- **సాధ్వి మాతాజీ నిర్మలానంద**

శంకరపల్లి, వెలుతురు సెప్టెంబర్ 21 :

శంకరపల్లి పరిధిలోని మణి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సామాజిక సమరసత ఆధ్వర్యంలో సంతు రవిదాస్ 650వ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ఉన్న 27 గ్రామాల నుండి అన్ని సామాజిక వర్గాలకు చెందిన 209 మంది ముఖ్య పెద్దలు విచ్చేసి విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాధ్వి మాతాజీ నిర్మలానంద (యోగాభారతి) జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. మన దేశ నిజమైన చరిత్రను పాఠశాల స్థాయి నుంచే నేర్చుకోవడం ద్వారానే భారతీయ వారసత్వం, సంస్కృతిపై పూర్తి అవగాహన వస్తుందని ఆమె అన్నారు. వ్యక్తి నిర్మాణంతోనే సమాజ నిర్మాణం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. సూర్యోదయం కంటే ముందే నిద్రలేవడం, ధ్యాన సాధన చేయడం వంటి మంచి అలవాట్లను, సరైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.పాశ్చాత్య సంస్కృతిని విడనాడి, మన సాంప్రదాయాలను గౌరవించాలన్నారు. ప్రతి ఇంట్లో భగవద్గీతను క్రమం తప్పకుండా అధ్యయనం చేయాలని, మొబైల్ వాడకాన్ని తగ్గించి.. మన పురాణాలు, ఇతిహాసాలు, శాస్త్రాలను పిల్లలకు వివరించాలని కోరారు. తల్లి అత్యంత గొప్ప గురువు అని గుర్తుచేస్తూ, దేశంలోని జాతి వ్యతిరేక, సంఘ వ్యతిరేక శక్తుల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండటం మనందరి కర్తవ్యమని సాధ్వి మాతాజీ స్పష్టం చేశారు.

కులాలు-వృత్తుల అనుసంధానమే భారతీయత

ప్రసాద్కార్యక్రమంలో ప్రధాన వక్త, సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ.. దేశంలోని రెండు లక్షల మంది సాధుసంతులు భారతీయ ఆధ్యాత్మిక పరంపరను మనకు అందిస్తున్నారని తెలిపారు.

మన సాంఘిక వ్యవస్థలో వివిధ కులాల ప్రజలు ఒకరికొకరు తోడ్పాటునందిస్తూ సమైక్యంగా జీవిస్తున్నారని కొనియాడారు. ప్రతి కులంలోనూ ఒక వృత్తి నైపుణ్యం, కళ, శాస్త్రం దాగి ఉన్నాయని, పూర్వం గ్రామాలు ఈ వృత్తుల ద్వారానే స్వయం సమృద్ధి సాధించాయని గుర్తుచేశారు. హిందూ ఆలయాల నిర్మాణం, జాతరలు, పండుగలలో అన్ని సామాజిక వర్గాల వారికి ప్రాధాన్యత ఉంటుందని, గ్రామీణ సేవలు అన్ని వర్గాలతో మిళితమై ఉన్నాయని వివరించారు.

అంటరానితనం దూరం.. సమరసత వైపు గ్రామాలు

సదస్సులో పాల్గొన్న వివిధ గ్రామాల పెద్దలు మాట్లాడుతూ.. ప్రస్తుతం గ్రామాల్లో కుల వ్యవస్థ, అంటరానితనం ప్రభావం చాలా వరకు తగ్గిపోయిందని హర్షం

వ్యక్తం చేశారు. జాతరలు, భజనలు, పూజలు, సామాజిక కార్యక్రమాలను అందరూ కలిసిమెలిసి జరుపుకుంటున్నామని, ఎలాంటి తారతమ్యాలు చూపడం లేదని స్పష్టం చేశారు. వినాయక చవితి, దసరా ఉత్సవాలు, సంక్రాంతి వంటి పండుగలను అందరం కలిసి ఏకతాభావంతో జరుపుకుంటున్నట్లు తెలిపారు. పౌరోహితులు మాట్లాడుతూ.. తాము అన్ని కులాల వారికి పౌరోహిత్యం నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్తీక పౌర్ణమి దీపాలంకరణ, మల్లికార్జున, బీరప్ప జాతరలను గ్రామస్తులంతా కలిసి కట్టుగా చేసుకుంటున్నామని వివరించారు.

ఘన సన్మానం

కార్యక్రమ ఉపన్యాసాల అనంతరం విచ్చేసిన గ్రామ పెద్దలు, వివిధ వృత్తుల ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సదస్సులో సామాజిక సమరసత శంకరపల్లి ఖండ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, ఈశ్వరయ్య, హరిశంకర్, రాజేందర్, ప్రశాంత్, లక్ష్మారెడ్డి, మొగులయ్య, నవీన్, నందు, ఆకాష్, కృష్ణయ్య, జంగయ్య, మహేశ్వరరావు, అంజయ్య, ప్రతాప్, ప్రతాపరెడ్డి, నాగిరెడ్డి, సంపత్ కుమార్, శ్రీకాంత్, బాలయ్య, సుధాకర్ గౌడ్, రాజు గౌడ్, కవ్వగూడెం శ్రీనులతో పాటు వివిధ గ్రామాల ప్రజలు, కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల
ఉచిత ఉపకరణాల గుర్తింపు శిబిరం

చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 21:

ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల సానుభూతి చూపడమే కాకుండా సహానుభూతి అందించేలా ఉండాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ డివిజన్ పరిధిలోని ప్రత్యేక అవసరాల పిల్లల కోసం సమగ్ర శిక్ష మరియు అలింకో సంస్థ సంయుక్తంగా చేపట్టిన ఉపకరణాల గుర్తింపు శిబిరం ఆమె ప్రారంభించి, ప్రసంగించడం జరిగినది. ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నదని వారికి అవసరమైన సహాయ సహకారాలను అందించడానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె కోరారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పథకాలు చేరడానికి ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ మరియు ప్రత్యేక ఉపాధ్యాయులు సహకరించాలని మండల విద్యాధికారి ఈ.గురువారావు అన్నారు. ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ మరియు ప్రత్యేక ఉపాధ్యాయులు జరిపే సర్వేలో ఏ ఒక్క దివ్యాంగ విద్యార్థినీ వదలకుండా గుర్తించాలని జిల్లా సహిత విద్యా సమన్వయకర్త పెసరు లింగారెడ్డి

సూచించారు. సోమవారం రోజున జరిగిన ప్రత్యేక విద్యార్థుల ఉపకరణాల గుర్తింపు శిబిరానికి చౌటుప్పల్ డివిజన్ పరిధిలో గల ఐదు మండలాల నుండి 60 మంది దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులు హాజరు కావడం జరిగింది. వారితో పాటు వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ , కౌన్సిలర్లు బత్తుల జయమ్మ దాస్ గౌడ్ , దేప రమ్యరాజు, పాక చిరంజీవి , ఉడుగు జ్యోతి రమేష గౌడ్, బద్రి గాలయ్య, పిల్లలమర్రి మధుసూదన్ మరియు యుపిఎస్ బంగారుగడ్డ ప్రధానోపాధ్యాయులు గుగులోత్ భద్రమ్మ, ప్రత్యేక ఉపాధ్యాయులు

మారుపాక భాస్కర్, షాజహాన్, బోయ శ్రీను, అశోక్ రెడ్డి ,నరేష్, సతీష్ రెడ్డి, కృష్ణ, శారద , సత్తమ్మ, శ్వేత మరియు ఐ ఈ ఆర్ పిలు రామచంద్రు, సుధామణి, జంగమ్మ, రజిని, సుజాత, అలింకో సంస్థ ప్రతినిధులు సోను కుమార్ , మహేంద్ర కపూర్, రితేష్, ఫిజియోథెరపిస్ట్ గుండెబోయిన రమేష్, జిల్లా వికలాంగుల సంక్షేమ నాయకులు ఏంజాల సత్తయ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లక్కారంలో మెగా హెల్త్ క్యాంప్

చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 21:

11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్ పురపాలిక లక్కారంలో మెగా హెల్త్ క్యాంప్‌ను సోమవారం నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్య సలహాలు, సూచనలు అందించారు.ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో యునాని మెడికల్ ఆఫీసర్ రోజీ మేరీ, ఫార్మసిస్ట్ సరిత, నేచురోపతి నిపుణురాలు అశ్విని, యోగ ఇన్‌స్ట్రక్టర్స్ ఝాన్సీ, సాత్విక్ లు పాల్గొని ప్రజలకు ఆరోగ్య సంరక్షణ, సహజ వైద్యం, యోగా మరియు ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా యునాని వైద్యురాలు రోజీ మేరీ మాట్లాడుతూ, వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే ముందుగానే ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. నిత్య జీవితంలో యోగా, ప్రకృతి ఆధారిత ఆరోగ్య పద్ధతులు, సమతుల్య ఆహారం మరియు క్రమబద్ధమైన జీవనశైలిని పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడు

కోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బిక్కు నాయక్ , గోపాల్ రెడ్డి, నారాయణరావు, నరసింహారెడ్డి మరియు స్థానిక ప్రజలు పాల్గొని వైద్యుల సలహాలు, సూచనలు పొందారు. ప్రజలకు ఆరోగ్య సేవలను అందించేందుకు ఇటువంటి ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

తెలంగాణ తొలి ఉద్యమ నేత, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ

- **బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం**

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 21:

తెలంగాణ తొలి ఉద్యమ నేత, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం కొనియాడారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చౌరస్తాలో గల కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమ సారథి అని, 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లో నింపారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని, శాసనసభ్యత్వాన్ని కూడా తృణప్రాయంగా త్యాగం చేసిన నిబద్ధత కలిగిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.చేనేత కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం జీవితాంతం పోరాడారనీ, ఆయన ఆశయాలను , ఆకాంక్షలు భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు సంపత్ రావు, గుర్రాల వెంకటరెడ్డి , గుజ్జ శ్రీనివాసరావు , కరివేద మహిపాల్ రెడ్డి ఆడిచర్ల రాజు, గుంజేటి శివ , శీలం శ్రీనివాస్ , జీడి మల్లేశం , కార్పొరేటర్ పెద్దపెల్లి జితేందర్ పాల్గొన్నారు.

మోడీని ఆదర్శంగా తీసుకొని యువత రాజకీయాల్లోకి రావాలి

- **బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు**
- **గుట్టలో పట్టణ బిజెపి అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ అధ్యక్షతన ఘనంగా సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమం**

యాదగిరిగుట్ట , సెప్టెంబర్ 21 (వెలుతురు):

భారత ప్రధాని నరేంద్ర మోడీని ఆదర్శంగా తీసుకొని యువత రాజకీయాల్లోకి రావాలని, ఆయన ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో భారీ ఎత్తున దేశవ్యాప్తంగా సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం యాదగిరిగుట్టలో బిజెపి పట్టణ శాఖ, బీజేవైఎం ఆధ్వర్యంలో సింహద్వారం వద్ద రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి, బిజెపి అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతోందని అన్నారు. అందులో భాగంగా యాదగిరిగుట్టలో బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు . ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా జీవితం లో 25 సం.. లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ఈ శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు యువత విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు మహిళలు భారీ ఎత్తున శిబిరాలలో పాల్గొని విజయవంతం చేస్తున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. రక్తదాన శిబిరంలో భారీ ఎత్తున యువత రక్త దానం చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీని ఆదర్శంగా తీసుకుంటూ యువత రాజకీయాల్లోకి రావాలంటూ అదేవిధంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు పిలుపునివ్వడం

జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్ , రచ్చ శ్రీనివాస్, కాదురీ అచ్చయ్య, చందా మహేందర్, సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ , సీనియర్ నాయకులు మాయ దశరథ, పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బెల్దే అశోక్, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు మాధురి , మండల మాజీ అధ్యక్షులు సత్యం, నల్ల వెంకట్ రెడ్డి, మందోజు నరేష్, సురేష్, కర్ణ, బుచ్చి బాబు, శివ, వినోద్, శ్రీశైలం, విజయ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో కొంపల్లి పాఠశాల ఘన విజయం

- **32 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక.**

మునుగోడు సెప్టెంబర్ 21, వెలుతురు :

మునుగోడు నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొంపల్లి విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల నుంచి సుమారు 50 పాఠశాలలు పాల్గొన్న ఈ క్రీడా పోటీలలో అత్యధికంగా 32 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం గొప్ప విశేషమని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.నియోజకవర్గ స్థాయిలో జరిగిన వివిధ క్రీడా పోటీలలో కొంపల్లి పాఠశాల విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిం చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠ శాల వ్యాయామ ఉపాధ్యాయుడు (ఫిజికల్ డైరెక్టర్) కున్రెడ్డి సుధాకర్ రెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఐదు మండలాల నుంచి 50 పాఠశాలలు పాల్గొన్న పోటీలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశా లగా కొంపల్లి పాఠశాల రికార్డు సృష్టించడం పాఠశాల కే కాకుండా గ్రామానికి గర్వకారణమని విద్యార్థుల శ్రమ

వారికి ఆటల్లో ఇచ్చిన తర్ఫీదు వల్లే ఈ ఫలితం సాధ్యమైదని వారు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జాల బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులకు చక్కని తర్ఫీదు ను ఇచ్చి మునుగోడు నియోజకవర్గ స్థాయిలో 32 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల వారి వెనుక ఉండి మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించే విధంగా చేసిన ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డిని ముందుగా అభినందించారు. అదేవిధంగా చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం అభినందనీయమని, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాల ను పెంపొందిస్తాయని అన్నారు. జిల్లా స్థాయికి ఎంపి కైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించి, వారి భవిష్యత్ క్రీడా ప్రస్థానానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగమ ణి, విజయలక్ష్మి, గేర నర్సింహ, పాల్గొని విద్యార్థులను అభినందించారు.

శ్రీ వెంకటేశ్వర కాలనీలో కన్నుల పండుగ గా వినాయక నవరాత్రి ఉత్సవాలు

- **అంగరంగ వైభవంగా సామూహిక కంకుమార్చన, అన్న ప్రసాద వితరణ...**
- **భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులు.**

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 21:

కరీంనగర్ పట్టణం 8వ డివిజన్ (అల్గునూరు) పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ సముదాయ ప్రాంగణంలో శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలు శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా , కన్నుల పండువగా అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక మండపం వద్ద భక్తిశ్రద్ధలతో చేపట్టిన సామూహిక కుంకుమార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. అలాగే

ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికిభక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. భక్తులందరూ భక్తిభావంతో స్వామివారి తీర్థప్రసాదాలను, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ సభ్యులు ప్రత్యేక చొరవ చూపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతిరోజూ వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి హర్షవర్ధన్ స్వామిల ఆధ్వర్యంలో గణనాథునికి విశిష్ట ప్రత్యేక పూజలు , అర్చనలు నిర్వహిస్తున్నారు . వినాయక ఉత్సవాల్లో కాలనీవాసులు, భక్తులు ఉత్సాహంగాపాలుపంచుకుంటూ గణనాథుని కృపకు పాత్రులవుతున్నారు. ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ నిర్వాహక కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.ప్రశాంత్, సంతోష్ కుమార్, సాయికుమార్, అక్షయ్ కుమార్, కొత్తూరి శ్రీనివాస్, చిందం మనోహర్, పెండ్యాల నాగరాజు, పెండ్యాల సాయి , చిందం సాయి, తిరుపతి, ఐతం గణేష్ , ఐతం నందన్ , కృష్ణ , స్వానిక్ కుమార్ , ప్రీతం, వరాల సాయి వంశీ, రామ్ చరణ్ , సాయి హర్షిత్ , రేణి , మాధవ్, రేవంత్ , మనోహర్ , విద్యాధరన్ , వెంకటేష్, సాయి లికిత్ , రాజీవ్ పటేల్ లతో పాటు శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య, బాధ్యులు సల్ల రాజయ్య, గడప

శేఖర్, సిరిపురం శ్రీనివాస్ , ఐతం వెంకన్న, సల్ల మల్లేశం , రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, మృత్యుంజయం , సిద్దయ్య , నర్సింగం, ముత్యం రెడ్డి, నూనె మధుసూదన్ , చిందం మల్లయ్య , నారాయణ , బూట్ల కరుణాకర్ , రాజేందర్ , శంకర్ శర్మ , ఐతం మహేష్, చిందం సంపత్ , స్వామి , కొట్టాల శ్రీనివాస్ , మోగిలి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా చెరుపల్లి సిద్ధులు

గుండాల సెప్టెంబర్ 21 .(వెలుతురు):

యాదాద్రి భువనగిరి జిల్లా: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా గుండాల మండలం అనంతరం గ్రామానికి చెందిన చెరుపల్లి సిద్ధులను నియమించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ చేతుల మీదుగా చెరుపల్లి సిద్ధులు నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, నాగరాజు ఆర్కే, నీలం వెంకటస్వామి. తదితర నాయకులు ముఖ్యంగా పాల్గొని నియామక పత్రాన్ని అందజేస్తూ చెరుపల్లి సిద్ధులకు అభినందనలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల హక్కులు, సంక్షేమం కోసం ఫోరం నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన చెరుపల్లి సిద్ధులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర

అధ్యక్షులు సీమ శ్రీనివాస్‌తో పాటు రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారి హక్కులు మరియు సంక్షేమం కోసం ఫోరం ఆధ్వర్యంలో మరింత బలంగా పనిచేస్తానని చెరుపల్లి సిద్ధులు తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులు, ఉద్యమకారులు, శ్రేయోభిలాషులందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫోరం నాయకులు, ఉద్యమకారులు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థులలో గో సంస్కృతి, విజ్ఞాన పెంపునకు రాష్ట్రవ్యాప్తంగా 'గోవిజ్ఞాన పరీక్షలు' - భారీ నగదు బహుమతులు!

- **గోమాత ప్రాముఖ్యతను భావి తరాలకు తెలియజేసే లక్ష్యంతో...**

మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 21:

గోమాత ప్రాముఖ్యతను విద్యార్థులకు గోవిజ్ఞాన పుస్తకాల ద్వారా తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 'గోవిజ్ఞాన పరీక్షలను' నిర్వహించడం జరుగుతోంది. ఈ పరీక్షలకు సంబంధించి ఇప్పటికే మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలను అందజేయడం జరిగిందని జిల్లా గోసేవ ప్రముఖ్ పులకరం శివ తెలిపారు. గ్రామ, జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులు, అలాగే సమాజంలో 10 సంవత్సరాలు నిండిన ఎవరైనా ఈ పరీక్షకు హాజరుకావచ్చు. విద్యార్థులలో గోవు ప్రాముఖ్యత, ఆవు పాలు, పెరుగు, వెన్న, నెయ్యి వంటి పోషక పదార్థాలపై అవగాహన కల్పించడం. అలాగే రైతులకు వ్యవసాయంలో గోమూత్రం మరియు సేంద్రీయ వ్యవసాయం ప్రాధాన్యతను తెలిపి, రసాయనాలు లేని ఆరోగ్యకరమైన భారతాన్ని నిర్మించాలనే సమున్నత సంకల్పంతో ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు.

బహుమతుల వివరాలు:

జిల్లా స్థాయిలో:

- **ప్రథమ బహుమతి: ₹5,000/-**
- **ద్వితీయ బహుమతి: ₹3,000/-**
- **తృతీయ బహుమతి: ₹2,000/-**
- **రాష్ట్ర స్థాయిలో:**
- **ప్రథమ బహుమతి: ₹1,00,000/-**
- **ద్వితీయ బహుమతి: ₹50,000/-**
- **తృతీయ బహుమతి: ₹25,000/-**

వీటితో పాటు అనేక ఇతర ప్రత్యేక బహుమతులను కూడా అందజేయనున్నారు.ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు లేదా ఇతర సందేహాల కొరకు జిల్లా ఇన్‌ఛార్జ్ పులకరం శివను 9948665797 నంబర్‌లో సంప్రదించగలరు.ఈ కార్యక్రమంలో మిర్యాల మురళి, జమ్ముల నరేష్, కళ్యాణ్, నరేష్ జుట్టు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

హుగ్గేలి సెక్టార్‌లో ఘనంగా జాతీయ పోషకాహార మాసోత్సవాలు

- గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారంపై అవగాహన...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

సంగారెడ్డి జిల్లా పరిధిలోని హుగ్గేలి సెక్టార్ రంజోల్–6 అంగన్‌వాడీ కేంద్రంలో రాష్ట్రీయ పోషణ్ మాహ్ (జాతీయ పోషకాహార మాసోత్సవాలు) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా CDPO సుశీల గర్భిణులు, పాలిచ్చే తల్లులు, చిన్నారులకు పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.అంగన్‌వాడీ కేంద్రంలో ఆకుకూరలు, పప్పుధాన్యాలు, గుడ్లు, పాలు, తృణధాన్యాలతో కూడిన వివిధ పౌష్టికాహార పదార్థాలను ప్రదర్శించారు. గర్భిణులు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన ఆహారం, బాలింతలు పాటించాల్సిన పోషకాహార నియమాలను అంగన్‌వాడీ సిబ్బంది వివరించారు. చిన్నారుల్లో ఎదుగుదల లోపాలు రాకుండా సమతుల్య ఆహారం అందించాల్సిన అవసరాన్ని తెలిపారు.కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

కొత్తపల్లి ఊర చెరువు పరిరక్షించండి...

- ఎఫ్.టి.ఎల్ ఆక్రమణలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి నేతలు.
- జాయింట్ సర్వేకు ఆదేశించిన జిల్లా కలెక్టర్

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 21:

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 17వ డివిజన్ కొత్తపల్లి ఊర చెరువు ఎఫ్.టి.ఎల్ పరిధిలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, చెరువును కాపాడాలని కోరుతూ సోమవారం రోజున కొత్తపల్లి మాజీ పట్టణ అధ్యక్షులు కెంచ శేఖర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన కలెక్టర్.. తక్షణమే జాయింట్ సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు.కొత్తపల్లి ఊర చెరువు సుమారు 876 ఎకరాలకు సాగునీరు అందిస్తుండగా, కొత్తపల్లి ప్రాంత ప్రజలకు ప్రధాన తాగునీటి వనరుగా ఉంది. మత్స్యకారులకు చేపల పెంపకానికి, రజకులకు బట్టలు ఉతకడానికి ఇదొక ఏకైక నీటి ఆధారం. ఈ చెరువు నిండినప్పుడు కొత్తపల్లితో పాటు రేకుర్తి, కొత్తయాస్వాడ, జ్యోతినగర్, వావిలాలపల్లి వరకు భూగర్భ జలాలు పెరిగి ఆయా ప్రాంతాల ప్రజల నీటి అవసరాలు తీరుతున్నాయి.సర్వే నెం. 686, 687లలో రియల్ ఎస్టేట్ బ్రోకర్లు, వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా నాలా కన్వర్షన్ చేయించి, అక్రమంగా మట్టి నింపుతూ చెరువు నీటి సామర్థ్యాన్ని తగ్గిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.జయ గార్డెన్ వెనుక ఉన్న ప్రధాన మురికి కాలువను ధ్వంసం చేసి మట్టితో పూడ్చివేయడం వల్ల 17వ డివిజన్‌లోని మురుగునీరు ఒకచోట నిలిచిపోయే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. ఎఫ్.టి.ఎల్ పరిధిలోని సర్వే నెంబర్లలో ఎలాంటి మోకా ఎంక్వైరీ చేయకుండా, రిజిస్ట్రేషన్లు జరగకుండా చూడాలని కోరారు. మున్సిపల్, ఇరిగేషన్ అధికారులకు ఇంతకుముందు పలుమార్లు విజ్ఞప్తి చేసినా చర్యలు శూన్యమని ఆరోపించారు.కలెక్టర్ స్పందించి వెంటనే జాయింట్ సర్వే కోసం కరీంనగర్ ఆర్డీవో, కొత్తపల్లి ఎంఆర్‌ఓ, నీటిపారుదల శాఖ అధికారులు మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అయితే, ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ వెంచర్లు, నాలా కన్వర్షన్లు

చేపట్టిన రియల్ ఎస్టేట్ వ్యాపారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్, దుబ్బసి సునీల్, వేముల శివ, మహేశని హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కురుమ యువ చైతన్య సమితి జిల్లా ఉపాధ్యక్షుడిగా దెండె మల్లేష్

మునుగోడు సెప్టెంబర్ 21(వెలుతురు):

కురుమ యువ చైతన్య సమితి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా మునుగోడు మండలం గూడపూర్‌కు చెందిన దెండె మల్లేష్ నియమితులయ్యారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు కుండే వెంకటేశం, ఉపాధ్యక్షుడు మందుల సత్యం కురుమ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని నియమించారు.తనకు అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తూ కురుమల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు సమితి బలోపేతానికి కృషి చేస్తానని మల్లేష్ తెలిపారు.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బండారు శంకర్,రావుల ఐలయ్య కురుమ,మోటే రమేష్ కురుమ,బండారు శ్రీశైలం కురుమ, మందుల సైదులు కురుమ,బండారు శ్రీను కురుమ పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా వెంచర్.. పుట్నాల మిల్లు నిర్మాణం!

- సర్వే నంబర్ 137లో నిబంధనల ఉల్లంఘనలపై అధికారులకు అల్గోల్ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు...

జహీరాబాద్ వెలుతురు, సెప్టెంబర్ 21:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని అల్గోల్ గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 137లో నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న వెంచర్, పుట్నాల మిల్లు నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని అల్గోల్ సర్పంచ్ చల్ల శ్రీనివాస్‌రెడ్డి అధికారులను కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో స్థానిక ఆర్డీఓ దేవుజా నాయక్, తహసీల్దార్ దశరథ్‌లకు ఆయన ఫిర్యాదు అందజేశారు.ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. సర్వే నంబర్ 137లో శ్రీ అశోక్ జాజు ఆధ్వర్యంలో నివాస స్థలాల కోసం వెంచర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే ఈ వెంచర్‌కు సంబంధించి ల్యాండ్ లే అవుట్ అనుమతులు తీసుకున్నట్లు ఎలాంటి పత్రాలు గ్రామ పంచాయతీకి సమర్పించలేదని సర్పంచ్ పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీకి కేటాయించాల్సిన 10 శాతం స్థలాన్ని కూడా పంచాయతీకి అప్పగించలేదని ఆరోపించారు.అదేవిధంగా ఇదే సర్వే నంబర్‌లో గ్రామ పంచాయతీకి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, అనుమతులు పొందకుండానే పుట్నాల మిల్లు నిర్మాణ పనులు చేపడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిర్మాణానికి సంబంధించిన అధికారిక అనుమతులు, ఇతర పత్రాలను పంచాయతీకి సమర్పించాలని కోరినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి డాక్యుమెంట్లు అందించలేదని తెలిపారు.ప్రభుత్వ నిబంధనలు, గ్రామ పంచాయతీ అనుమతులను ఉల్లంఘిస్తూ

చేపడుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వెంచర్, పుట్నాల మిల్లు నిర్మాణాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనల మేరకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. గ్రామ పంచాయతీ, గ్రామ ప్రజల తరఫున అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

53వ సారి రక్తదానం చేసి ఔదార్యం చాటుకున్న ఓంప్రకాష్

వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 21:

సంగారెడ్డి జిల్లా :– కేంద్రంలోని శ్రీ బాలాజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తికి ఓ నెగటివ్ రక్తం అవసరమని తెలుసుకున్న ప్రముఖ సామాజిక సేవకుడు ఓంప్రకాష్ స్పందించి రక్తదానం చేయడం జరిగింది తను ఇప్పటివరకు 53వ సారి రక్తదానం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. నాగల్‌గిద్ద మండలం ఉట్పల్లి గ్రామానికి చెందిన ఓంప్రకాష్ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడాన్ని తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అనే సిద్ధాంతంతో రక్తదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రక్తదానం చేయడంతో పాటు రక్తదాన శిబిరాల ఏర్పాటుకు కూడా ఓంప్రకాష్ చేస్తున్న కృషి అభినందనీయ మని పలువురు ప్రశంసించారు. అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారికి తన వంతు సహాయం అందిస్తూ సమాజ సేవలో ముందుండటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సామాజిక సేవ, రక్తదాన రంగంలో ఓంప్రకాష్ చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు డాక్టరేట్ గౌరవం కూడా లభించింది. అలాగే ఆయన తెలంగాణ రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందారు. ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర నాయకుడిగా సేవలు అందిస్తూ రక్తదానంపై అవగాహన కల్పిస్తున్నారు. మరింత మంది రక్తదానం చేసేందుకు ప్రోత్సహిస్తూ చేస్తున్న ఆయన సేవలను పలువురు అభినందించారు.

మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- స్కూల్ శానిటేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని CITU వినతి...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని CITU నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం CITU ఆధ్వర్యంలో RDO కార్యాలయ AOకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా CITU జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న శానిటేషన్ కార్మికులకు కనీస వేతనాలు కూడా అమలు కావడం లేదన్నారు. దీనికి తోడు నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, ప్రతి నెల ఒకటో తేదీన కార్మికుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా వేతనాలు జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేయడంతో పాటు ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు.కార్మికుల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కారం చూపకపోతే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని మహిపాల్ హెచ్చరించారు. కార్యక్రమంలో స్కూల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (CITU) నాయకులు శాంతమ్మ, గోపాల్, స్వరూపతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకులు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదం వితరణ

కౌడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 21:

మండల కేంద్రంలోని కొత్త కాలనీలోని గల్లీకా గణేష్ మండపం వద్ద ఈరోజు బి.ఆర్.ఎస్ యువ నాయకుడు పోలా నవీన్ కుమార్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం చేయడం జరిగింది. పోల నవీన్ కుమార్ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకుడిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించి నిమజ్జనం చేయడం జరుగుతుందని అలాంటి వినాయకుడి మండపం వద్ద అన్నదాన ప్రసాదం చేయడం నా అదృష్టమని అన్నారు. వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భుజరంపేట మల్లేశం, దుర్గా గౌడ్, జగన్, డాక్టర్ శ్రీనివాస్, టీచర్ కృష్ణ, రమేష్, సత్యం, బ్రహ్మచారి తోపాటు మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

TNGOs MACH Society Ltd., గచ్చిబౌలి డైరెక్టర్ ఎన్నికల్లో TNGOs యూనియన్ అధికారిక ప్యానెల్ ఘన విజయం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

TNGOs MACH Society Ltd., Gachibowliలో ఖాళీ అయిన రెండు డైరెక్టర్ పదవులకు నిన్న జరిగిన ఎన్నికల్లో TNGOs యూనియన్ అధికారిక ప్యానెల్ అభ్యర్థులు కారం రవీందర్ రెడ్డి , కట్కూరి శ్రీకాంత్ విజయం సాధించారు.మొత్తం 2,107 మంది సభ్యులకు గాను 867 మంది ఓటు హక్కును వినియోగించుకోగా, 7 ఓట్లు చెల్లనివిగా నమోదయ్యాయి. కారం రవీందర్ రెడ్డి – 583 ఓట్లు, కట్కూరి శ్రీకాంత్ – 302 ఓట్లు ఎన్నికల అధికారి మోహన్ రావు ఇరువురిని విజేతలుగా అధికారికంగా ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా శ్రీమతి ఉమాదేవి, శ్రీ గోవర్ధన్ రెడ్డి గారు TNGOs యూనియన్ అధికారిక ప్యానెల్‌కు మద్దతుగా తమ అభ్యర్థిత్వాన్ని విరమించుకోవడం విశేషం.ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా ముగిశాయి. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను శ్రీ కె. స్వామిగౌడ్, శ్రీ సుధాకర్, శ్రీ దేవిప్రసాదరావు, శ్రీ మీమిళ్ల రాజేందర్, శ్రీ మారం జగదీశ్వ ర్, శ్రీ ముజీబ్, శ్రీ ఎం.ఏ. హమీద్ అభినందించారు.

ఆరుట్ల శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో శివస్వాముల గురుస్వామి లొంగరి యాదగిరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- **29వ సోమవారం అన్నదాన ప్రభువు మదర్ గుడ్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నేరెళ్ల శంకర్**

మంచాల వెలుతురు సెప్టెంబర్ 21:

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయంలో ప్రతిసోమ వారం గౌడ సంఘం పెద్దలు దాతల సహకారంతో శివస్వాముల గురు స్వామి లొంగరి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం29వ సోమవారం అన్నదాన ప్రభువు మదర్ గుడ్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నేరెళ్ల శంకర్ ముందుగా కంఠమహేశ్వర దేవాలయంలో కు టుంబ సభ్యులు గౌడ సంఘం పెద్దలు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చెరుకు నరసింహగౌడ్ వై యస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ మార

గోని మాసయ్యగౌడ్ పాండాల కృష్ణగౌడ్ పెద్దగోని శ్రీనివాస్ గౌడ్ అయ్యప్ప గురుస్వాములు కావలి శ్రీనివాస్ ముదిరాజ్ లొంగరి దాసుతో కలిసి కంఠ మహేశ్వర స్వామికి శివలింగానికి ప్రత్యేక పూజలుచేశారు అనంతరం భక్తులకు అన్నదాన కార్య క్రమం ప్రారంభించారు ఈకార్యక్రమంలో సుంకరి జంగయ్యగౌడ్ శివస్వాముల గురుస్వామివినోద్ నాయక్.సుంకరి లచ్చయ్యగౌడ్ దూసరి రాజుగౌడ్ బుడిగల జంగయ్య కోరే వెంకటేష్ పాల్గొన్నారు.

హయత్ నగర్ లోని అజయ్ క్లినిక్ సీజ్

- **రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణకుమారి గారి ఆదేశాల మేరకు అక్రమ క్లినిక్ లపై తనిఖీలు.**

హయత్ నగర్ వెలుతురు సెప్టెంబర్ 21:

సోమవారం రోజున హయత్ నగర్ లోని అజయ్ క్లినిక్ ను డెమో గంగాసాని మంజుల, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సత్యరత్న, మెడికల్ ఆఫీసర్ డా. ప్రియాంక మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కలిసి తనిఖీ చేసి సీజ్ చేయడం జరిగింది. అజయ్ క్లినిక్ డా. సరిత పేరు పైన రిజిస్టర్ చేసి ఉంది. రిజిస్ట్రేషన్ తేదీ ఎక్స్‌పైర్ అయినందున డా. సరిత MBBS, DMHO కార్యాలయంలో రెన్యువల్‌కు అప్లై చేసుకున్నది. ఆమె లేని సమయంలో అర్హత లేని వ్యక్తి వైద్యం చేస్తున్న కారణంగా ప్రస్తుతం ఆ క్లినిక్‌ను సీజ్ చేయబడింది.డిఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లాలో నిబంధనలకు మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆరుట్ల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

- **ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**
- **కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజు ముదిరాజ్, కార్యదర్శి చిందం శ్రీశైలం**

మంచాల వెలుతురు సెప్టెంబర్ 21:

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహ కారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజ కవర్గం నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్ర భుత్వం ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినేతృ త్వం లోని ప్రజాప్రభుత్వం పేదప్రజల సంక్షేమం కొరకు అనేక పథకాలు తీసుకొచ్చిందనిఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ వార్డుసభ్యులు అనం గల్ల జగన్నాదం మహమ్మద్

ఇమ్రాన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నరసింహగౌడ్ బుట్టి కృష్ణ ముదిరాజ్ కంబాలపల్లి బుగ్గరాములు మార లక్ష్మణ్ కోరే బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య ముదిరాజ్ అంతటి రాజుగౌడ్ మార సురేష్ దాసరమోని రమేష్ మానిపా టి వెంకటేష్ సుంకరి ప్రవీణ్ గౌడ్ ఆరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగల పరమేష్ యూ త్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రావుల నాగరాజు నాయకులు ఊదరి నర్సింహా ఎ న్నిదుల సురేష్ ఆర్ల శ్రీకాంత్ మాడపాకుల యాదగిరి నూతన గంటి కృష్ణ మంకు ప్రవీణ్ బత్తుల రాజు గౌడ్ ఎండి అశ్రఫ్ జిలమోని శ్రీనివాస్ తవిటి యాదగిరి మెకానిక్ శేఖర్ నూకం శివ దాసర మోని రాజు జిలమోని శంకర్ ఆడెపు శేఖర్ జోగు అశోక్ దాసరమోని ప్రభాకర్ ఆరుట్ల సోషల్ మీడియా కన్వీనర్ దూసరి రాజుగౌడ్ పాండాల సాగర్ పాల్గొన్నారు.

కే.సీ. గుప్తా ఆశయ సాధనలో శ్రీ వాసవి రక్షణ కవచం

సూర్యాపేట వెలుతురు సెప్టెంబర్ 21 :

పేద ఆర్యవైశ్యులకు సేవలు అందించాలనే లక్ష్యంతో వాసవి క్లబ్‌ను స్థాపించి ఎంతోమందికి అండగా నిలిచిన స్వాతంత్ర్య సమరయోధుడు, వాసవి క్లబ్ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా (కే.సీ. గుప్తా) ఆశయ సాధనలో శ్రీ వాసవి రక్షణ కవచం పనిచేస్తోందని సంస్థ గౌరవ సలహాదారులు తప్పీ గాంధీ, కలకోట లక్ష్మయ్య తెలిపారు.సోమవారం శ్రీ వాసవి రక్షణ కవచం నిర్వాహకులు బచ్చు పురుషోత్తంతో కలిసి జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో ఏర్పాటు చేసిన కే.సీ. గుప్తా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సూర్యాపేటలో శ్రీ వాసవి రక్షణ కవచాన్ని ఏర్పాటు చేసి పేద ఆర్యవైశ్యులకు విద్య, వైద్యం, ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సూర్యాపేటలో శ్రీ వాసవి రక్షణ కవచాన్ని ఏర్పాటు చేసి పేద ఆర్యవైశ్యులకు విద్య, వైద్యం, ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.స్వాతంత్ర్య సమరయోధుడు కే.సీ. గుప్తా మనవడు సందీప్ గుప్తా శ్రీ వాసవి రక్షణ కవచానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. సంస్థ

ద్వారా దాతల నుంచి ప్రతి నెలా రూ.100 చొప్పున విరాళాలు సేకరించి, ప్రతి నెలా ఒక పేద ఆర్యవైశ్య కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సూర్యాపేటలో శ్రీ వాసవి రక్షణ కవచాన్ని ఏర్పాటు చేసి పేద ఆర్య వైశ్యులకు విద్య, వైద్యం, ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారుఇటీవల నీల స్వరాజ్యలక్ష్మి కాలు ఆపరేషన్ కోసం రూ.10 వేల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సూర్యాపేటలో శ్రీ వాసవి రక్షణ కవచాన్ని ఏర్పాటు చేసి పేద ఆర్య వైశ్యులకు విద్య, వైద్యం, ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారుఇప్పటివరకు శ్రీ వాసవి రక్షణ కవచంలో సుమారు 180 మంది సభ్యులు స్వచ్ఛందంగా చేరి పేద ఆర్యవైశ్యులకు ఆర్థిక సహాయం అందించేందుకు సేవలందిస్తున్నారని తెలిపారు. మరింత మంది సభ్యులుగా చేరి పేద ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి రక్షణ కవచం సభ్యులు కందిమల్ల మధుసూదన్, చల్లా సత్యనారాయణ, సోమ ప్రవీణ్ కుమార్, గుడిపాటి రమేష్, జర్నలిస్ట్ కృష్ణయ్య, తల్లాడ కృష్ణమూర్తి, వీరవెల్లి ఉమ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు తరాల ఉద్యమ నాయకుడు ఉద్యమాలే శ్వాసగా బతికిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

నాలుగు తరాల ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన పోరా టాలను జాజుల లింగం గౌడ్ స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు ప్రజా ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ముందువరుసలో నిలిచి పోరాడారని పేర్కొన్నారు. సామాజిక వివక్షకు వ్యతిరేకంగా, అణగా రిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి చరిత్ర లో నిలిచిపోయిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం

1969 లో తన మంత్రి పదవిని కూడా త్యాగం చేశారని గుర్తుచేశారు.ఉద్యమం అంటే పదవుల కోసం కాదు.. ప్రజల హక్కుల కోసం పోరాటం" అనే స్ఫూర్తి ని కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితం తో చూపించారని జాజుల లింగం గౌడ్ అన్నారు.

నేటి తరానికి ఆయన పోరాట జీవి తం ఆదర్శంగా నిలు స్తుందని పేర్కొన్నారు.

పర్వేదలో పర్యావరణ హిత గణేశుడి లడ్డూ వేలం

- **₹1.50 లక్షలు దక్కించుకున్న సత్యనారాయణ రెడ్డి బృందం**
- **పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా యువసేన ప్రతిజ్ఞ**
- **ప్రతి ఏటా మట్టి విగ్రహాల ప్రతిష్ఠాపనకే మొగ్గు**

శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 21 :

మండల పరిధిలోని పర్వేద గ్రామంలో నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డూ వేలం పాట ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. గ్రామానికి చెందిన ప్రముఖులు సత్యనారాయణ రెడ్డి, ఎం.వెంకట్ రెడ్డి, శ్రీరామచంద్ర రెడ్డి, , డి. ప్రసాద్‌లు కలిసి పోటీపడి రూ. 1,50,000/- (అక్షరాలా లక్షా యాభై వేల రూపాయలకు) ఈ ప్రతిష్ఠాత్మక లడ్డూను దక్కించుకున్నారు.ఈ సంద ర్భంగా యువసేన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తమ మండపంలో కేవలం లడ్డూ వేలం మాత్రమే కాదు, ప్రకృతిని కాపాడటమే ప్రధాన లక్ష్యంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పర్యావరణాన్ని రక్షించడంలో భాగంగా నే ప్రతి సంవత్స రం రసాయన రంగులు లేని మట్టి విగ్రహాన్ని మాత్రమే ప్రతిష్ఠిస్తున్నామని, రాబోయే రోజుల్లోనూ ఇదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తామ ని యువసేన సభ్యులు స్పష్టం చేశారు. లడ్డూను

దక్కించుకున్న భక్తులకు, ఉత్సవాల విజయవంతానికి సహకరించి న గ్రామస్తులందరికీ ఈ సందర్భంగా కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

కురుమల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

మునుగోడు,సెప్టెంబర్ 21(వెలుతురు):

కురుమ సమాజ అభివృద్ధి, సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కురుమ యువ చైతన్య సమితి (KYCS) రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందుల సత్యం కురుమ కోరారు. నల్లగొండలో నిర్వహించిన కురుమ యువ చైతన్య సమితి జిల్లా ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వరంగల్ విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని, కురుమలకు రాజకీయంగా అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దొడ్డి కొమురయ్య ఆత్మగౌరవ భవనాన్ని కురుమ విద్యార్థుల విద్య,వసతి అవసరాలకు వినియోగించేలా అభివృద్ధి చేయాలని కోరారు.కొమురవెల్లి మల్లన్న ఆలయ చైర్మన్ పదవిని కురుమ సమాజానికి ఇవ్వాలని, గొంగడి నేతను ప్రోత్సహిస్తూ ఉన్ని పరిశ్రమను అభివృద్ధి చేయాలని సూచించారు. 50 ఏళ్లు నిండిన గొర్రెల కాపరులకు ప్రత్యేక పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కురుమ యువత విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో మరింతగా ఎదగాలని మందుల సత్యం పేర్కొన్నారు.

గుప్త నిధుల కోసం అక్రమ తవ్వకాలు.. 12 మంది అరెస్ట్

- **మరో వ్యక్తి పరారీ.. కారు, బైక్‌లు, సెల్‌ఫోన్లు స్వాధీనం**

సూర్యాపేట వెలుతురు సెప్టెంబర్ 21 :

గుప్త నిధుల కోసం పురాతన దర్గాలో అక్రమంగా తవ్వకాలు జరిపిన ఘటనలో 12 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు పెన్పహాడ్ పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి ఒక కారు, రెండు బైక్‌లు, ఒక స్కూటీ, రెండు పారలు, రెండు టెంకలు, 12 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పెన్పహాడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అనాజిపురం గ్రామంలోని పురాతన, చారిత్రక దర్గా (మసీదు)లో గుప్త నిధులు ఉన్నాయనే అనుమానంతో కొందరు వ్యక్తులు సెప్టెంబర్ 16న రాత్రి అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నట్లు గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీ సులు వెంటనే దర్గా వద్దకు చేరుకున్నారు. రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో ఏపీ–16–డీఆర్–5256 నంబర్ గల కారుతో పాటు బైక్‌లపై వచ్చిన వ్యక్తులు దర్గా ఆవరణలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించి తవ్వకాలు జరుపుతున్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ ఘటనపై అనంతారం గ్రామంలో జీపీఓగా పనిచేస్తున్న పెరుమళ్ల పిచ్చమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెన్పహాడ్ ఎస్ఐ ఎన్. బాలు నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సూర్యాపేట రూరల్ సీఐ జి. రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎస్ఐ బాలు నాయక్ దర్యాప్తు కొనసాగించి 12 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

అరెస్టయిన నిందితులు:

- దొంగరి మధన్, దోసపహాడ్ గ్రామం
- షేక్ సైదా, దోసపహాడ్ గ్రామం
- సయ్యద్ అమీర్ అలీ, కాసరాబాద్ గ్రామం
- షేక్ రహమాన్ రఫీ, బీమవరం గ్రామం, నందిగామ మండలం
- షేక్ అహమ్మద్, నందిగామ గ్రామం
- షేక్ మహ్మద్ రఫీ, మాగుళ్ల గ్రామం, నందిగామ
- మహ్మద్ సుల్తానా మియా, బోరువా గ్రామం,పోలీస్‌స్టేషన్ పరిధి, జార్ఖండ్
- పి. మీనయ్య, రాజీవ్‌నగర్, దురాజ్‌పల్లి
- సయ్యద్ అక్బర్, దోసపహాడ్ గ్రామం
- రూపాని వెంకన్న, దురాజ్‌పల్లి గ్రామం

పరారీలో ఉన్న నిందితుడు:

స్వాధీనం చేసుకున్న వస్తువులు:

ఒక కారు, రెండు బైక్‌లు, ఒక స్కూటీ, రెండు పారలు, రెండు టెంకలు, 12 సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.గుప్త నిధుల పేరుతో జరిగే మోసాలను ప్రజలు నమ్మవద్దని పోలీసులు సూచించారు. ఇలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఎస్ఐఆర్–2026పై రానున్న 30 నుంచి 40 రోజులు ప్రత్యేక దృష్టి సారించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి
- ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి
- అక్టోబర్ 25లోపు అన్ని ప్రక్రియలు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 21:

ఎస్ఐఆర్–2026 ప్రక్రియలో భాగంగా రానున్న 30 రోజులు ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.ఎస్ఐఆర్–2026 కార్యక్రమంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం ఫారం–6, ఫారం–7, ఫారం–8 దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, వీటి పరిష్కారాన్ని వేగవంతం చేయాలని సూచించారు. నోటీసులు జారీ చేయడంతో పాటు వాటిపై తదుపరి చర్యలు చేపట్టి దరఖాస్తులను ఎప్పటికప్పుడుపరిష్కరించాలని ఆదేశించారు. చివరి నిమిషం వరకు ఫారం–6, 7, 8 దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ముందుగానే పరిష్కరించాలని స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ప్రతి బీఎల్ఓకు నిర్దిష్ట లక్ష్యాలను కేటాయించి, వారి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.అక్టోబర్ చివరి వారంలోగా అనామలీస్, ఇతర మ్యాపింగ్‌కు సంబంధించి ఓటర్లకు జారీ చేయాల్సిన నోటీసులు, వాటి పరిష్కార ప్రక్రియలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు. ఎస్ఐఆర్–2026కు సంబంధించిన అన్ని పనులను 25–10–2026లోపు పూర్తి చేయాలని, చివరి 10 రోజులను చివరి క్షణంలో అవసరమయ్యే సవరణలు, ఇతర ప్రక్రియల కోసం కేటాయించుకోవాలని ఆదేశించారు.ఫారం–6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా అందజేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఫారం–6తో పాటు అవసరమైన డిక్లరేషన్, సంబంధిత పత్రాలను సమర్పించేలా అర్హులైన ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు.ఓటర్లకు జారీ చేసే నోటీసులను బీఎల్ఓలు మాత్రమే పంపిణీ చేయాలని, బీఎల్ఏలను నోటీసుల పంపిణీ ప్రక్రియలో పాల్గొననివ్వకూడదని స్పష్టం చేశారు. అవసరమైన సందర్భాల్లో బీఎల్ఏలు ఇళ్లనుగుర్తించడంలో సహకరించవచ్చని తెలిపారు. బీఎల్ఏ ద్వారా నోటీసులు పంపిణీ చేసినట్లు గుర్తిస్తే సంబంధిత బీఎల్ఓపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వయోవృద్ధులు, దివ్యాంగులు, విదేశాల్లో ఉన్న ఓటర్ల తరపున వారి కుటుంబ సభ్యులు విచారణకు హాజరై సంబంధిత పత్రాలను సమర్పించవచ్చని తెలిపారు. ఈ విషయంపై బీఎల్ఓలు సంబంధిత ఓటర్లకు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సమాచారం అందించాలని సూచించారు. బీఎల్ఓ స్థాయిలో ఐదు రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా సమీక్షించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ..ఎస్ఐఆర్–2026 ప్రక్రియలో నిర్దేశించిన లక్ష్యాలను, నోటీసుల జారీ, విచారణ, దరఖాస్తుల పరిష్కారం వంటి ప్రతి ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

భాదిత కుటుంబానికి కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరు సమ్మిగౌడ్ చేయూత

- సారయ్య ముదిరాజ్ పిల్లల ఉన్నత చదువులకు భరోసా..
- దశదిన కర్మకు 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకుల అందజేత

కేసముద్రం వెలుతురు సెప్టెంబర్ 21:

కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ కుల సంఘం సభ్యుడు కీర్తిశేషులు మొలకల సారయ్య ముదిరాజ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మిగౌడ్ పీసీసీ సభ్యులు దస్రునాయక్ తో కలిసి శనివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, వారి దుఃఖంలో తానూ భాగస్వామినని తెలిపారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.సారయ్య పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారి ఉన్నత చదువులకు తన వంతు సహాయం అందిస్తానని చిలువేరు సమ్మిగౌడ్ హామీ ఇచ్చారు. దశదిన కర్మ కార్యక్రమాలకు తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు గుగులోతు దసురు నాయక్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు వాటిని అందించారు.ఆపదలో ఉన్న కుటుంబాన్ని పలకరించి, మాటలకే పరిమితం కాకుండా అవసరమైన సమయంలో చేయూత అందించిన చిలువేరు సమ్మిగౌడ్‌కు కాట్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబానికి అండగా నిలవడంతో పాటు పిల్లల చదువుకు సహాయం చేస్తానని హామీ ఇవ్వడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి గ్రామ ఉపసర్పంచ్ చాగంటి యాదగిరి, గ్రామ కమిటీ అధ్యక్షులు జల్లె యకాంబరం, ఉపాధ్యక్షులు పుట్ట ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు జాటోత్ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు కాలేపాక కలమ్మ, లక్ష్మయ్య, కర్పూరపు వెంకటేశ్వర్లు, సాంబారి వీరస్వామి, బోదాసు చంద్రయ్య, అడప రవీందర్, శీలం యాదగిరి, దెబ్బట సూరయ్య, కుంచం మునీందర్, కాలేపాక కృష్ణవేణి, వంశీ, ఏఐడీఎఫ్ నాయకులు గడ్డం నాగార్జున, బాదావత్ నరేష్, ఆంగోతు శివ, జాటోత్ లాల్‌సింగ్, గూగులోత్ సురేష్, ఆంగోతు వీరు, పోలేపాక శ్రీనివాస్, గుండెపాక మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 84 ఫిర్యాదులు

- ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి
- ప్రజావాణిలో మొత్తం 84 ఫిర్యాదుల స్వీకరణ
- రెవెన్యూ శాఖకు 44, ఇతర శాఖలకు 40 వినతులు
- అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశం
- ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచన

రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 21:

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 84 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందుతున్న ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత గడువు లోగా పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు చెందిన 44, ఇతర శాఖలకు చెందిన 40, మొత్తం 84 దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కిరణ్మయి , చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మైనింగ్ లీజుల ప్రీ-ఆక్షన్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

మైనింగ్ లీజుల ప్రీ–ఆక్షన్ ప్రక్రియకు సంబంధించి వివిధ శాఖల నుంచి అవసరమైన అనుమతులు, ఎన్‌ఓసీల జారీ అంశాలపై ప్రీ–ఆక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు.సహాయ సంచాలకులు ,గనుల మరియు భూగర్భ శాఖ(Mines) మెంబర్–కన్వీనర్‌గా, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. TGIIC, అటవీ, పర్యావరణ, భూగర్భ జలాలు, నీటి పారుదల తదితర శాఖల అధికారులు, కందుకూరు ఆర్డీవోతో పాటు కందుకూరు, ఆమనగల్, యాచారం, మంచాల్ మండలాల తహసీల్దార్లు హాజరయ్యారు.మైనింగ్‌కు సంబంధించిన ప్రతిపాదనలను అంశాల వారీగా పరిశీలించి, ఆయా ప్రాంతాల్లో అవసరమైన NOCలు, శాఖాపరమైన అనుమతులు, భూ వినియోగం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. సంబంధిత శాఖలు తమ పరిధిలోని అంశాలను త్వరితగతిన పరిశీలించి అవసరమైన నివేదికలు, అనుమతుల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.మైనింగ్ లీజుల ప్రీ–ఆక్షన్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.

ప్రశాంత వాతావరణంలో
గణేష్ నిమజ్జనాలు నిర్వహించాలి

సూర్యాపేట వెలుతురు సెప్టెంబర్ 21:

గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. గణేష్ నిమజ్జనాల కోసం జిల్లాలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిమజ్జన ప్రదేశంలో క్రేన్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.నిమజ్జనాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు.బుధవారం గణేష్ నిమజ్జనాలను పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దలచెరువు మినీ ట్యాంక్‌బండ్ వద్ద నిమజ్జన ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహా, మున్సిపల్ చైర్మన్ నివేదిత లక్ష్మాది, స్థానిక డీఎస్పీ, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన ఏర్పాట్లు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్, పారిశుద్ధ్యం, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ.. ఉత్సవ కమిటీలు ముందస్తుగా నిమజ్జనానికి బయలుదేరి వీలైనంత త్వరగా నిమజ్జనం పూర్తి చేసుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనాల కోసం జిల్లాలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిమజ్జన ప్రదేశంలో క్రేన్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.నిమజ్జనానికి వినియోగించే వాహనాలు పూర్తి కండిషన్‌లో ఉండాలని, వాహనాలపై పిల్లలను ఎక్కించరాదని స్పష్టం చేశారు. వృద్ధులు, మహిళలు నిమజ్జన ప్రదేశాలకు దూరంగా ఉండి భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు.

పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

జిల్లా ఎస్పీ నరసింహా మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనాల కోసం జిల్లాలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిమజ్జన ప్రదేశంలో క్రేన్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అన్ని కోణాల్లో భద్రతా చర్యలు చేపట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యువత, ఉత్సవ కమిటీలు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

మున్సిపల్ చైర్మన్ నివేదిత లక్ష్మాది మాట్లాడుతూ.. నిమజ్జన ప్రదేశంలో నీరు కలుషితం కాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చెత్తను ఎప్పటికప్పుడు తరలించేందుకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశామని చెప్పారు. గణేష్ నిమజ్జనాల కోసం జిల్లాలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిమజ్జన ప్రదేశంలో క్రేన్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.మున్సిపల్ సిబ్బందితో నిరంతరం పారిశుద్ధ్య పనులు చేపట్టి నిమజ్జన ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని తెలిపారు.గణేష్ నిమజ్జనాల కోసం జిల్లాలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిమజ్జన ప్రదేశంలో క్రేన్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, ఆర్డీఓ వేణు మాధవరావు, స్థానిక డీఎస్పీ ప్రసన్నకుమార్, పట్టణ, రూరల్ ఇన్‌స్పెక్టర్లు వెంకటయ్య, రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, ఫైర్ ఎస్ఐ జానయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అనంతల కృపాకర్, సభ్యులు రంగరాజు రుక్మారావు, చల్ల మల్ల నరసింహ, కౌన్సిలర్లు గండూరి రమేష్, కుమ్మరకుంట్ల వేణు, కొనతం రాజేష్ రెడ్డి, రాపర్తి శీను, ఈఈ కిరణ్, డీఈ ప్రణయ్ రెడ్డి, ఏఈ తిరుమలేష్, మున్సిపల్ మేనేజర్ ఎం. బుచ్చిబాబు, కారింగుల ఉపేందర్, బండపల్లి పాండురంగ చారి, తన్నీరు వాసు, కోడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు రెయిన్ కోట్స్ అందజేసిన ఎస్పీ

సూర్యాపేట, సెప్టెంబర్ 21 (వెలుతురు):

వర్షాకాలంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది సౌకర్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర పోలీస్ శాఖ సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖకు కేటాయించిన రెయిన్ కోట్స్‌ను జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ సోమవారం ఏఆర్ పోలీస్ సిబ్బందికి అందజేశారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా పోలీస్ సిబ్బందికి రెయిన్ కోట్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, విధి నిర్వహణకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.ప్రజల సమస్యల కు తక్షణమే స్పందిస్తూ వారి భద్రతకు అండగా నిలవాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ సూచించారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యం, భద్రతతో పాటు విధి నిర్వహణకు అవసరమైన మౌలిక సౌకర్యాల కల్పనకు జిల్లా పోలీస్ శాఖ తరపున తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పోలీస్ సంఘం అధ్యక్షుడు రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్‌తో పాటు ఏఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సెప్టెంబర్ 26 నుంచి ఐదు రోజుల పాటు బ్యాంకులు బంద్

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (వెలుతురు):

దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 26 నుంచి 30 వరకు ఐదు రోజుల పాటు బ్యాంకింగ్ సేవలకు అంతరాయం ఏర్పడనుంది. సెప్టెంబర్ 26న నాలుగో శనివారం, 27న ఆదివారం కావడంతో బ్యాంకులు సాధారణంగా పనిచేయవు. 28 నుంచి 30వ తేదీ వరకు బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేపట్టనున్నారు. ఐదు రోజుల పనిదినాల విధానం అమలు చేయడంతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్లతో యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యం లో ఖాతాదారులు ముందస్తుగా అవసరమైన బ్యాంకింగ్ లావాదేవీలను పూర్తి చేసుకోవాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఎస్‌బీఐ సూచించింది.

అయితే ఏటీఎంలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, మొబైల్

గనులు, భూగర్భ వనరుల శాఖపై సీఎస్ సమీక్ష

- అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి
- విజిలెన్స్ బృందాలతో నిరంతరం తనిఖీలు, దాడులు
- శాఖలో నియామకాలు, పదోన్నతుల ప్రక్రియ వేగవంతం చేయాలి
- రాష్ట్ర ఆదాయాన్ని పెంచేలా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలి

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ సెప్టెంబర్ 21:

ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గనులు, భూగర్భ వనరుల శాఖపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాఖ పనితీరు, పరిపాలనా అంశాలు, ఆదాయ సమీకరణ, సిబ్బంది నియామకాలు, పదోన్నతులు తదితర అంశాలపై సీఎస్ సమగ్రంగా సమీక్షించారు. శాఖ పరిధిలోని ఖనిజ వనరుల సమర్థవంతమైన వినియోగం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియలను నిబంధనల మేరకు వేగవంతం చేయాలని సూచించారు. సిబ్బంది కొరత కారణంగా శాఖ కార్యకలాపాలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.రాష్ట్రంలో అక్రమ ఇసుక రవాణా, అక్రమ తవ్వకాలు, అనధికారికంగా ఖనిజాల తరలింపును అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. అక్రమ కార్యకలాపాలు జరిగే ప్రాంతాలను గుర్తించి నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, విజిలెన్స్ బృందాలతో ఆకస్మిక తనిఖీలు, దాడులు చేపట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని సూచించారు.అక్రమ ఇసుక రవాణా, అక్రమ తవ్వకాలపై వచ్చిన ఫిర్యాదులపై తక్ష

ణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్ స్పష్టం చేశారు. శాఖలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా గనులు, భూగర్భ వనరుల శాఖను మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే విధంగా సమన్వ యంతో పనిచేయాలని సీఎస్ అధికారులను ఆదేశిం చారు.ఈ సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ జనరల్ (విజిలెన్స్, ఎన్‌ఫోర్స్ మెంట్)డి.ఎస్. చౌహాన్, ITE& C సంయుక్త కార్యదర్శి, డైరెక్టర్ మైన్స్ అనుదీప్ పాల్గొన్నారు.

తెలంగాణ లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్–2026కు ఘనంగా ఏర్పాట్లు

- క్రీడా వేదికలు, వసతి, రవాణా, భద్రతపై మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

రాష్ట్రంలో ఈ ఏడాది డిసెంబర్ 11 నుండి 23 వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్–2026 పోటీలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో పోటీల ఏర్పాట్లపై సచివాలయం లో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోటీల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను శాఖల వారీగా మంత్రి సమీక్షించారు. క్రీడా వేదికల సిద్ధత, మౌలిక సదుపాయాల కల్పన, క్రీడాకారుల వసతి, రవాణా, భద్రత, వైద్య సదుపాయాలు, ఆహారం, పరిశుభ్రత, స్వాగత ఏర్పాట్లు, ప్రచార కార్యక్రమాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే యువ క్రీడాకారులకు తెలంగాణలో అత్యుత్తమ వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి క్రీడా వేదికలో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, పోటీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని

సూచించారు.ఖేలో ఇండియా యూత్ గేమ్స్ వంటి జాతీయ స్థాయి పోటీలు తెలంగాణలోని యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు మరిన్ని అవకాశాలను కల్పిస్తాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేయడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.తెలంగాణ ఆతిథ్యానికి, క్రీడా రంగంలో రాష్ట్ర ప్రతిష్ఠకు తగిన స్థాయిలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహించేందుకు అధికారులు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో మంత్రి తో పాటు రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఎండి సోని బాలదేవి, క్రీడా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి

సూర్యాపేట, సెప్టెంబర్ 21 (వెలుతురు):

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, బీఎల్ఓ విధుల నుంచి అంగన్వాడీ టీచర్లను మినహాయించాలని, అంగన్వాడీలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంపటి గురూజీ మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు అవుతున్నా వేతనాలు పెంచకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీలకు రూ.26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హులైన అంగన్వాడీ సిబ్బందికి ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, వారి పిల్లల వివాహాలకు కల్యాణలక్ష్మి పథకం వర్తింపజేయాలని కోరారు. వేతనాలు పెంచకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.యూనియన్ జిల్లా అధ్యక్షురాలు తాటిపాముల నాగలక్ష్మి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంతెనపల్లి సుజాత మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లకు బీఎల్ఓ విధుల కారణంగా పనిభారం పెరిగిందని, వెంటనే ఆ విధుల నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన ఆహారం, గుడ్లు, కందిపప్పు సరఫరా చేయాలని కోరారు.ఎన్‌హెచ్‌టీఎస్, పోషణ్ అభియాన్ యాప్‌లకు బదులుగా ఒకే యాప్‌ను అందుబాటులోకి తీసుకురావాలని, పనిభారం తగ్గించాలని, అధికారుల వేధింపులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఆయా, టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి నెలా అంగన్వాడీ కేంద్రాలకు గ్యాస్ బిల్లు చెల్లించాలని, ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. గ్యాస్ స్టవ్‌లు, వంట పాత్రలను కొత్తగా అందించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం అంగన్వాడీ సిబ్బంది సమూహంగా కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు గేటు వద్ద అడ్డుకున్నారు. దీంతో అక్కడే ఆందోళన కొనసాగించారు. అనంతరం డీడబ్ల్యూఓ నర్సింహారావు అక్కడికి చేరుకుని యూనియన్ నాయకులతో చర్చించారు. అయినప్పటికీ నాయకులు తమ ఆందోళనను కొనసాగించారు. తర్వాత 10 మందితో కూడిన ప్రతినిధి బృందం కలెక్టర్‌ను గ్రీవెన్స్‌లో కలిసి వినతిపత్రం సమర్పించింది. తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. వేతనాల పెంపు అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమల, రఫియా, విజయ, సరిత, అనసూర్య, ఇందిర, రమణ, జ్యోతి, సావిత్రి, చంద్రకళ, ఉమా, తయ్యబ, విజయలక్ష్మి, మహబూబి, సీతా, జరినా, నాగలక్ష్మి, రహిమా, మంగమ్మ, నసీమ, శైలజ, సృజన, లలిత, అనిత, షైజాది, శోభ, కళావతి, కొండలమ్మ, శకుంతల, సవిత, కవిత, స్వర్ణ, చిట్టెమ్మ, వినయకుమారి, రుద్రమదేవి, రజిత, గోవింద్ పద్మ, సోమగాని రమణ, నిర్మల, మంగ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ శాఖపై
మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

గురుకులాలు, హాస్టళ్లలో నాణ్యమైన విద్య & పౌష్టికాహారం

మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థలు, బీసీ హాస్టళ్ల పనితీరుపై మంత్రి ఆరా తీశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు పాఠ్యప్రణాళికతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం మరింత మెరుగైన ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని మంత్రి సూచించారు.గురుకులాలు, హాస్టళ్లలో విద్యా ప్రమాణాల మెరుగుదల, మౌలిక వసతుల కల్పన, క్రీడలకు ప్రాధాన్యం, సిబ్బంది నియామకాలు, డిజిటల్ విద్య, ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, కుల సంఘాలతో సమన్వయం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

బీసీల ఆర్థికాభివృద్ధికి చర్యలు

బీసీల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీసీ విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా నైపుణ్యాభివృద్ధితో పాటు పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు తమ ప్రతిభను వివిధ రంగాల్లో అభివృద్ధి చేసుకునేలా అవసరమైన అవకాశాలను కల్పించాలని అధికారులకు సూచించారు.

గురుకులాలకు సొంత భవనాల నిర్మాణంపై దృష్టి

రాష్ట్రంలో మొత్తం 327 బీసీ గురుకుల పాఠశాలలు ఉండగా, ప్రస్తుతం కేవలం 21 పాఠశాలలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. మిగిలిన గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో కొనసాగుతున్న నేపథ్యంలో, వివిధ జిల్లాల్లో గురుకుల పాఠశాలలకు సొంత భవనాల నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని స్థల సేకరణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఇప్పటికే స్థలం పాఠశాలలకు భవనాల నిర్మాణం చేపట్టేందుకు ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్కతో చర్చించి అవసరమైన నిధులు మంజూరు అయ్యే లా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.అలాగే బీసీ గురుకులాలు, హాస్టళ్ల పరిసరాలను ఎప్పటికప్పుడు ఉంచాలని, విద్యార్థుల కు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించా లని అధికారులను ఆదేశించారు.బీసీ సంక్షేమ పథకాలు అర్హు లైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.సమీక్షా సమా వేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బాల మాయా దేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, పాల్గొన్నారు.

సూర్యాపేటను కరువు జిల్లాగా ప్రకటించాలి

- గోదావరి జలాలతో సాగు, తాగునీరు అందించాలి

సూర్యాపేట, సెప్టెంబర్ 21 (వెలుతురు):

సూర్యాపేట జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య, ఓపిడీఆర్ జిల్లా కార్యదర్శి సుంకరి రమేష్‌బాబు, నాయకుడు వై. సురేందర్ డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పత్తి, కంది, వరి తదితర పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని తెలిపారు. ఎల్లంపల్లి, మిడ్‌మానేరు ప్రాజెక్టుల నుంచి వర్షాల కారణంగా వరద నీరు వచ్చినప్పటికీ కోదాడ, తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల్లోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల చెరువులను గోదావరి జలాలతో నింపడం లేదని ఆరోపించారు. ఎస్సారెస్పీ నీటిని అందించాలని గత ఏడాది నుంచి నీటిపారుదల శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగానికి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించి ఆందోళనలు చేసినా ప్రభుత్వం స్పందించలేదని అన్నారు.మోతె మండలం నామవరం చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేస్తే మునగాల, నడిగూడెం, మోతె, చివ్వెంల మండలాలకు సాగు, తాగునీటి సమస్యలు తీరుతాయని తెలిపారు. ఈ అంశాన్ని గతంలోనే ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు.ఎల్‌నినో ప్రభావంపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించలేదని ఆరోపించారు. రైతుల బ్యాంకు రుణాల్లో రూ.2 లక్షల లోపు రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జాతీయ రహదారికి సమాంతరంగా శంషాబాద్, హైదరాబాద్, చౌటుప్పల్, చిట్యాల, సూర్యాపేట, విజయవాడ, అమరావతి మీదుగా బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పించాలని, ప్రతిపాదిత అలైన్‌మెంట్‌ను

యథావిధిగా కొనసాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పిస్తే ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.సూర్యాపేటను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో గ్రామీణ పేదల సంఘం, ఓపిడీఆర్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఓపిడీఆర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కోడిబండ్లయ్య, అనంతుల యల్లయ్య, ఎడ్ల వెంకన్న, వీరబోయిన వెంకన్న, శిగ రవి, పాలకూరి ఎల్లయ్య, తండు కృష్ణ, మండవ శ్రీను, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో దసరా సెలవులు

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (వెలుతురు):

తెలుగు రాష్ట్రాల్లో విద్యాసంస్థలకు దసరా సెలవులను ఆయా ప్రభుత్వాలు ప్రకటించాయి. తెలంగాణలో అక్టోబర్ 10 నుంచి 22వ తేదీ వరకు మొత్తం 13 రోజుల పాటు సెలవులు ఇవ్వనున్నారు. అక్టోబర్ 23న విద్యాసంస్థలు తిరిగి ప్రారంభమవుతాయి. ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబర్ 12 నుంచి 21వ తేదీ వరకు 10 రోజుల పాటు దసరా సెలవులు ఉంటాయి. ఈ మేరకు ఆయా రాష్ట్రాల విద్యాశాఖలు ఉత్తర్వులు జారీ

చేశాయి.

జర్నలిస్టులు వృత్తి నిర్వహణలో టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

- తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

సోమవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీలో కృత్రిమ మేధలో (AI), టూల్స్ & టెక్నిక్స్, వర్క్ షాపు ను తెలంగాణ మీడియా అకాడమీ, డాటా లీడ్స్, గూగుల్ న్యూస్ ఇనిషివేటివ్ సంయుక్త ఆధ్వర్యంలో

నిర్వహించారు. ప్రముఖ దినపత్రికలు, టీవీ ఛానల్స్‌కు చెందిన తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలకు సంబంధించిన జర్నలిస్టులు ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిజం వృత్తి రంగంలో జర్నలిస్టులు కూడా ఏఐ పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిజం వృత్తిలో భాగంగా డిజిటల్ మీడియా, సోషల్ మీడియాలో ఏఐ ని జర్నలిస్టులు వృత్తిలో భాగంగా ఉపయోగించుకొని రిపోర్టింగ్ లో సులభతరమైన పద్ధతులను పాటించి తక్కువ సమయంలోనే ఎక్కువ అంశాలను పాఠకులకు, వీక్షకులకు అందించవచ్చు అని ఆయన అన్నారు. రిసోర్స్ పర్సన్ ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టు కూడా నిత్య విద్యార్థి లాగా ఉండాలన్నారు. అదేవిధంగా తాను కూడా నిత్యం ఏదో ఒకటి నేర్చుకుంటూ నిత్య విద్యార్థిగానే కొనసాగుతున్నానని తన వృత్తి జీవితం గురించి వివరించారు. ఏఐ శిక్షణలో భాగంగా ఏఐ టూల్స్ ఉపయోగాలు, ప్రమాదాలు, ఏఐ పద్ధతులు, నియమ నిబంధనలు, ప్రాథమిక అంశాల గురించి విస్తృతంగా వివరించారు. కృత్రిమ మేధ జర్నలిస్టుల వృత్తిలో భాగంగా తప్పనిసరి అయిందన్నారు. చాట్ జిపిటి, పెర్ప్లెక్సిటీ, నోట్ బుక్ ఎల్ ఎం, గూగుల్, జమినై, మిడ్ జర్నీ, సోరా, విఇఓ3, తదితర టూల్స్ ని పరిచయం చేసి జర్నలిస్టులు ఎలా ఉపయోగించాలో పవర్ పాయింట్

ప్రజెంటేషన్, ఉదాహరణల ద్వారా అవగాహన కలిగించారు. AI డాటా ట్రైయినింగ్ లో వినియోగంలో లోపం వల్ల, ప్రామ్టింగ్ ఇంజనీరింగ్ సరిగా చేయకపోవడం వల్ల, ఈ వివక్ష లేదా తప్పుడు సమాచారం వ్యాప్తి చేందుతుంది అన్నారు. AI నైతిక నియమాలు తదితర అంశాలకు లోబడి జర్నలిస్టులు బాధ్యతా యుతంగా కృత్రిమ మేధ పరిజ్ఞానంను ఉపయోగించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

- చేనేత, పద్మశాలి సమాజ అభ్యున్నతికి ఆయన సేవలు చిరస్మరణీయం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్థపు మురళి, గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత కార్మికుల సంక్షేమం కోసం, పద్మశాలి సమాజ అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. చేనేత రంగ అభివృద్ధికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సహకార రంగ వ్యవస్థ నిర్మాణంలోనూ ఆచార్య

కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.చేనేత కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఆయన సాగించిన పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పద్మశాలి సమాజ అభివృద్ధి, చేనేత వృత్తి పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు వనం దుష్యంతుల, ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షుడు పుట్ట పాండురంగయ్య, అఖిల భారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్, ఏబీపీఎస్ కార్యదర్శి బొడ్ల తిరుపతి, టీపీపీఎస్ మహిళా అధ్యక్షురాలు గుంటుక రూప, పోరండ్ల శారద ప్రభాకర్, టీపీపీఎస్ ఉపాధ్యక్షుడు గుర్రం శ్రావణ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రాజు, ఏపీపీఎస్ ఉద్యోగుల విభాగం అధ్యక్షుడు తిరందాస్ యాదగిరి, ఉపాధ్యక్షుడు గోలి వినోద్ కుమార్, హైదరాబాద్ నాయకులు బొమ్మర్ల సతీష్, ఎలగందుల అంజయ్య, అతి నగరం సుదేశ్, వనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు, పద్మశాలి సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించారు.

అక్టోబర్ 2 గ్రామసభల్లో ఎల్‌నినో యాక్షన్ ప్లాన్‌పై తీర్మానాలు

- **ప్రతి గ్రామపంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దాలి: మంత్రి సీతక్క**

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:

ఎల్‌నినో ప్రభావంతో రానున్న కాలంలో ఎదురయ్యే పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామస్థాయిలో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.ఖైరతాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం మంత్రి సీతక్క పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. అక్టోబర్ 2న నిర్వహించనున్న గ్రామసభలు, ఎల్‌నినో నేపథ్యంలో గ్రామాల వారీగా చేపట్టాల్సిన పనులు, ఈ ఏడాది గ్రామపంచాయతీల్లో అమలు చేయాల్సిన అభివృద్ధి ప్రణాళికపై మంత్రి సమీక్షించారు.ఈ సమావేశానికి స్పెషల్ సీఎస్ దానకిషోర్, అడిషనల్ కమిషనర్ పి. రవీందర్‌తో పాటు శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

గ్రామసభల్లో ఎల్‌నినో యాక్షన్ ప్లాన్‌పై తీర్మానాలు

ఎల్‌నినో తీవ్రత, దాని ప్రభావం గురించి అందరికీ అవగాహన ఉందని మంత్రి సీతక్క తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని అసెంబ్లీలో ఇప్పటికే యాక్షన్ ప్లాన్‌పై చర్చించి తీర్మానం చేశామని చెప్పారు. అక్టోబర్ 2న ప్రతి గ్రామపంచాయతీలో నిర్వహించే గ్రామసభల్లో ఎల్‌నినో యాక్షన్ ప్లాన్‌పై చర్చించి, గ్రామస్థాయిలో అవసరమైన చర్యలపై తీర్మానాలు చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామానికి అవసరమైన పనులు ఏమిటి? అందుబాటులో ఉన్న నిధులు ఎంత? వచ్చే ఏడాది కాలంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా గ్రామపంచాయతీలకు అందే నిధులు ఎంత? అనే అంశాలపై గ్రామసభల్లో సమగ్రంగా చర్చించి, గ్రామ అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను ఆమోదించాలని మంత్రి సూచించారు.

అవసరాలకు అనుగుణంగా.. ప్రాధాన్యత క్రమంలో పనులు

ప్రతి గ్రామపంచాయతీకి ఒకే రకమైన అభివృద్ధి ప్రణాళిక కాకుండా గ్రామాల వారీగా ఉన్న అవసరాలు, అందుబాటులో ఉన్న నిధులను బట్టి పనులను ఎంపిక చేయాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.ప్రజలకు అత్యవసరమైన పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ తర్వాత ఇతర అభివృద్ధి పనులను చేపట్టాలని సూచించారు.ఆర్థికంగా, సామాజికంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో శాశ్వత సామాజిక ఆస్తులు సృష్టించేలా పనుల ఎంపిక ఉండాలని మంత్రి అన్నారు.

ఉపాధి హామీతో గ్రామాల్లో భారీగా పనులు

ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ఏడాది రాష్ట్రంలో సుమారు రూ.6,700 కోట్లను ఖర్చు చేస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు.దీంతో ప్రతి గ్రామపంచాయతీలో సగటున సుమారు రూ.50 లక్షల విలువైన పనులు జరిగే అవకాశం ఉందని చెప్పారు.ఉపాధి హామీ పనులు కోరిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఒకవైపు గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించడం, మరోవైపు గ్రామాలకు ఉపయోగపడే శాశ్వత సామాజిక ఆస్తులను సృష్టించడం లక్ష్యంగా పనులు చేపట్టాలని సూచించారు.

జలసిరి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

గ్రామీణ ప్రాంతాల్లో నీటి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సీతక్క అన్నారు. జలసిరి కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి, గ్రామాల్లో నీటి సంరక్షణ, నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపునకు ఉపయోగపడే పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

జిల్లాల వారీగా ఇప్పటికే రాష్ట్రస్థాయి అధికారులను ప్రోగ్రామ్ మానిటరింగ్ అధికారులుగా నియమించామని మంత్రి తెలిపారు.వచ్చే రెండు రోజులపాటు ఈ అధికారులు తమకు కేటాయించిన జిల్లాల్లో పర్యటించాలని, కింది స్థాయి సిబ్బందికి గ్రామసభలు, ఎల్‌నినో యాక్షన్ ప్లాన్, ఉపాధి హామీ పనులు, జలసిరి కార్యక్రమంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. కేవలం కార్యాలయాల్లో సమావేశాలు నిర్వహించడం కాకుండా.. అధికారులు గ్రామస్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని మంత్రి స్పష్టం చేశారు.గ్రామాల వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకుని, ప్రజల అవస

రాలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

ప్రతి గ్రామపంచాయతీ.. మోడల్ పంచాయతీగా

రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క తెలిపారు.ప్రజలకు ఉపాధి, గ్రామాలకు మౌలిక వసతులు, నీటి భద్రత, శాశ్వత సామాజిక ఆస్తులు కల్పించేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు."గ్రామసభ కేవలం సమావేశం కాదు.. గ్రామ అభివృద్ధికి దిశానిర్దేశం చేసే వేదిక. ప్రజల అవసరాలు తెలుసుకుని, అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసి ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి" అని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు.

చైనా AIకి మరింత అభివృద్ధి అవసరం

- **అమెరికా స్థాయి ప్రమాదాలను ఎదుర్కొనే సామర్థ్యం లేదు: హువావే**

షాంఘై, వెలుతురు సెప్టెంబర్ 21:

అమెరికా ప్రముఖ సంస్థలు నివేదించిన స్థాయి భద్రతా ప్రమాదాలను ఎదుర్కొనే సామర్థ్యం చైనా కృత్రిమ మేధస్సు (AI)కి ఇంకా పూర్తిస్థాయిలో లేదని హువావే రొటేటింగ్ ఛైర్మన్ ఎరిక్ జు అన్నారు. షాంఘైలో జరిగిన హువావే కనెక్ట్ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. చైనా డెవలపర్లు AI మోడళ్ల అభివృద్ధిని మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2035 నాటికి ప్రపంచవ్యాప్తంగా AI ప్రాసెసింగ్ ట్రాఫిక్‌లో 90 శాతానికి పైగా వాటా అటానమస్ ఏజెంట్లదే ఉంటుందని

హువావే అంచనా వేస్తోందని తెలిపారు.

రూ.2,684 కోట్ల LIC మోసం కేసులో అనిల్ అంబానీపై CBI కేసు

- **రిలయన్స్ క్యాపిటల్‌పైనా కేసు నమోదు**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ)కి రూ.2,684.57 కోట్ల నష్టం కలిగించారనే మోసం ఆరోపణలపై రిలయన్స్ క్యాపిటల్, దాని మాజీ ఛైర్మన్ అనిల్ అంబానీ, ఇతరులపై సీబీఐ కేసు నమోదు చేసింది.తప్పుడు సమాచారం, ప్రాతినిధ్యాల ఆధారంగా రిలయన్స్ క్యాపిటల్‌లో రూ.3,900 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు ఎల్ఐసీ పేర్కొంది. నిధుల దుర్వినియోగం, ఖాతాలను తారుమారు చేయడం వంటి ఆరోపణలను ఎల్ఐసీ చేసింది.ఈ ఆరోపణలపై దర్యాప్తులో భాగంగా రిలయన్స్ క్యాపిటల్, అనిల్ అంబానీతో పాటు ఇతరులపై సీబీఐ కేసు నమోదు

చేసినట్లు సమాచారం.

ఇటలీ పాఠశాలల్లో బురఖా, నిఖాబ్‌పై నిషేధానికి మెలోని ప్రతిపాదన

రోమ్, వెలుతురు సెప్టెంబర్ 21:

ఇటలీలోని పాఠశాలల్లో బురఖా, నిఖాబ్ ధరించడాన్ని నిషేధించడంతో పాటు ఒక్కో తరగతి గదిలో విదేశీ విద్యార్థుల సంఖ్యను పరిమితం చేసేలా చట్టం తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ విషయాన్ని ఇటలీ ప్రధాని జార్జియా మెలోని వెల్లడించారు.ప్రతిపాదిత చట్టం ప్రకారం విదేశీ విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఇటాలియన్ భాష నేర్చుకోవాల్సి ఉంటుంది. భాషా నైపుణ్యాలను పెంపొందించడం, సామాజిక సమైక్యతను ప్రోత్సహించడం ఈ ప్రతిపాదన ప్రధాన ఉద్దేశమని మెలోని తెలిపారు.అయితే ఒక్కో తరగతి గదిలో విదేశీ విద్యార్థులకు విధించనున్న

గరిష్ఠ పరిమితిని ఇంకా ఖరారు చేయలేదని ఆమె పేర్కొన్నారు.

ఏపీలో 50 ఏళ్లు నిండిన చేనేతలకు కొత్త పింఛన్లు

అమరావతి, వెలుతురు సెప్టెంబర్ 21:

ఆంధ్రప్రదేశ్‌లో 50 ఏళ్లు నిండిన చేనేత కార్మికులకు త్వరలో కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ పింఛన్ల కోసం ఇప్పటివరకు 15,521 దరఖాస్తులు అందగా.. పింఛన్ల కోసం దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఉచితమని ప్రభుత్వం స్పష్టం చేసింది. దరఖాస్తుల కోసం మధ్యవర్తులను ఆశ్రయించవద్దని సూచించింది. అధికారులు క్షేత్రస్థాయిలో వాటిని పరిశీలిస్తున్నారు.పింఛన్ల కోసం దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఉచితమని ప్రభుత్వం స్పష్టం చేసింది. దరఖాస్తుల కోసం మధ్యవర్తులను ఆశ్రయించవద్దని సూచించింది. పింఛన్ల మంజూరుకు డబ్బులు తీసుకునే అధికారులపై కఠిన చర్యలు తీసుకుం

టామని మంత్రి సవిత హెచ్చరించారు.

ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలు షురూ.. సెప్టెంబర్, అక్టోబర్‌లో జరిగే కీలక పరీక్షలు.. తేదీలు ఇవే

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 21:

దేశవ్యాప్తంగా వివిధ కేంద్ర నియామక సంస్థలు పలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ప్రస్తుతం పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో పలు కీలక నియామక పరీక్షలు జరగనున్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI), స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (SSC), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్ (IBPS), రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ (RRB)లకు సంబంధించిన పరీక్షలు ఈ రెండు నెలల్లో నిర్వహించనున్నారు. అభ్యర్థులు పరీక్ష తేదీలను ముందుగానే తెలుసుకుని, అందుబాటులో ఉన్న స్టడీ మెటీరియల్‌తో ప్రిపరేషన్‌ను మరింత మెరుగుపరుచుకోవచ్చు.

సెప్టెంబర్, అక్టోబర్‌లో జరిగే పరీక్షల తేదీలు ఇవే..

SBI క్లర్క్ పరీక్ష తేదీలు: సెప్టెంబర్ 26, 27 తేదీల్లో

SSC CGL (టైర్-1) పరీక్ష తేదీలు: సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 30 వరకు

IBPS PO/MT (మెయిన్స్) పరీక్ష తేదీ: అక్టోబర్ 4

RRB టెక్నీషియన్ పరీక్ష తేదీలు: అక్టోబర్ 6, 9 తేదీల్లో

IBPS క్లర్క్ పరీక్ష తేదీలు: అక్టోబర్ 10, 11 తేదీల్లో

RRB సెక్షన్ కంట్రోలర్ పరీక్ష తేదీలు: అక్టోబర్ 12, 13 తేదీల్లో

RRB JE పరీక్ష తేదీలు: అక్టోబర్ 27, 28, 30 తేదీల్లో

పరీక్ష తేదీలు సమీపిస్తున్న నేపథ్యంలో అభ్యర్థులు తమకు సంబంధించిన సిలబస్‌ను మరోసారి పరిశీలించుకోవాలి. ఇప్పటికే చదివిన అంశాలను రివిజన్ చేయడంతో పాటు మాక్ టెస్టులు, ప్రీవియస్ పేపర్లు, ప్రాక్టీస్ ప్రశ్నలను సాధన చేయడం ద్వారా పరీక్షకు సన్నద్ధతను పెంచుకోవచ్చు. అలాగే ప్రతి పరీక్షకు సంబంధించిన CBT విధానం, సిలబస్, పరీక్ష సమయం, మార్కుల విధానం వంటి అంశాలను ముందుగానే తెలుసుకోవాలి. పరీక్షకు ముందు చివరి రోజుల్లో కొత్త అంశాల కంటే రివిజన్, మాక్ టెస్టులు, ముఖ్యమైన టాపిక్స్‌పై దృష్టి పెట్టడం ఉపయోగకరంగా ఉంటుంది.

రైస్ మిల్లర్లకు ఇక చుక్కలే..! ప్రతి బుధవారం సడెన్ చెక్.. సీఎంఆర్‌పై డిజిటల్ కన్ను..!

తెలంగాణ వెలుతురు సెప్టెంబర్ 21:

రైస్ మిల్లుల్లో ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియ, ప్రభుత్వానికి అందాల్సిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (CMR) డెలివరీలపై నిఘా మరింత పెరగనుంది. సీఎంఆర్ వ్యవస్థలో అక్రమాలు, స్టాక్ గోల్‌మాల్‌కు అడ్డుకట్ట వేసేందుకు సివిల్ సప్లయ్స్ శాఖ కొత్త డిజిటల్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ఫిజికల్ వెరిఫికేషన్ (PV) యాప్ను అందుబాటులోకి తెచ్చింది.ఈ యాప్ ద్వారా మిల్లుకు కేటాయించిన ధాన్యం నుంచి మిల్లింగ్, బియ్యం నిల్వలు, ప్రభుత్వానికి చేసిన CMR డెలివరీ వరకు వివరాలను డిజిటల్‌గా ట్రాక్ చేయనున్నారు. ముఖ్యంగా తనిఖీల కోసం ర్యాండమైజేషన్ విధానాన్ని అమలు చేయడం ఈ వ్యవస్థలో కీలక అంశంగా మారింది.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి బుధవారం రైస్ మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నారు. ఏ అధికారి ఏ మిల్లుకు వెళ్లాలన్నది ముందుగానే నిర్ణయించకుండా PV యాప్ ద్వారా ర్యాండమ్‌గా కేటాయిస్తారు. తనిఖీకి వెళ్లే అధికారికి సుమారు 12 గంటల ముందు లేదా ఒక రోజు ముందు SMS ద్వారా సమాచారం అందుతుంది. దీంతో ముందుగానే సమాచారం తెలుసుకుని స్టాక్‌ను మార్చడం లేదా రికార్డులను సర్దుబాటు చేయడం వంటి అవకాశాలను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.తనిఖీ సమయంలో యాప్‌లో నమోదైన వివరాలను మిల్లులోని వాస్తవ నిల్వలతో అధికారులు పోల్చి చూస్తారు. కేటాయించిన ధాన్యం ఎంత? ఎంత మిల్లింగ్ చేశారు? ప్రభుత్వానికి ఎంత CMR బియ్యం ఇచ్చారు? ఇంకా ఎంత ఇవ్వాలి? ప్రస్తుతం మిల్లులో ఉండాల్సిన స్టాక్ ఎంత? వంటి వివరాలను పరిశీలిస్తారు. లెక్కల్లో తేడాలు కనిపిస్తే వాటిని యాప్‌లోనే నమోదు చేసి, అవసరమైతే పంచనామా నిర్వహించి సంబంధిత నివేదికను డిజిటల్‌గా

అప్‌లోడ్ చేస్తారు.ఈ వ్యవస్థ ద్వారా మిల్లర్లతో పాటు తనిఖీలు నిర్వహించే అధికారుల పనితీరుపైనా పర్యవేక్షణ ఉండనుంది. క్షేత్రస్థాయి అధికారులు నమోదు చేసిన వివరాలను ఉన్నతాధికారులు, జాయింట్ కలెక్టర్లు, హెడ్ ఆఫీస్ బృందాలు పరిశీలించే అవకాశం ఉంటుంది. గత సీజన్లలో CMR బియ్యం డెలివరీలో వెనుకబడిన మిల్లర్లపైనా ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. పెండింగ్ స్టాక్, బకాయిలు, డెలివరీ వివరాలను యాప్‌లో ట్రాక్ చేయడం ద్వారా డిఫాల్ట్ మిల్లర్లపై పర్యవేక్షణ పెంచనున్నారు.మొత్తంగా ర్యాండమ్ తనిఖీలు, డిజిటల్ రికార్డులు, ఫిజికల్ స్టాక్‌తో పోలిక, ఉన్నతస్థాయి క్రాస్‌చెకింగ్ ద్వారా సీఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత పెంచాలని అధికారులు భావిస్తున్నారు. ఈ విధానం క్షేత్రస్థాయిలో ఎంత సమర్థంగా అమలవుతుందన్నదే కీలకంగా మారనుంది.

24 ఏళ్లుగా పరారీలో ఉన్న హత్య కేసు నిందితుడి అరెస్ట్

అహ్మదాబాద్, వెలుతురు సెప్టెంబర్ 21:

2002 నాటి రాజస్థాన్ హత్య కేసులో 24 ఏళ్లుగా పరారీలో ఉన్న 54 ఏళ్ల దినేష్‌భాయ్ దేశాయ్‌ను అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అరెస్టు చేశారు.రాజస్థాన్‌లోని పాలి జిల్లాకు చెందిన డెలారామ్ నాయిని మోటారుసైకిల్‌ను ఎస్‌యూవీతో ఢీకొట్టి హత్య చేసేందుకు దేశాయ్ కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో అప్పటి నుంచి అతడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.సాంకేతిక నిఘా ఆధారంగా దేశాయ్ అహ్మదాబాద్‌లోని వేజల్‌పూర్ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించిన

క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అనంతరం రాజస్థాన్ పోలీసులకు అప్పగించారు.

అమెరికా భూతల దాడుల భయంతో ఇరాన్ భారీగా బలగాల మోహరింపు

- **420,000 మంది సైనికుల్లో అత్యధికులను సరిహద్దులకు తరలింపు**

టెహ్రాన్, వెలుతురు సెప్టెంబర్ 21:

అమెరికాతో ఉద్రిక్తతలు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో ఇరాన్ భారీగా సైనిక బలగాలను సరిహద్దు ప్రాంతాలకు తరలించినట్లు సమాచారం. దేశంలోని సుమారు 4.20 లక్షల మంది సైనికుల్లో అత్యధిక మందిని సరిహద్దుల వద్ద మోహరించినట్లు కథనాలు పేర్కొంటున్నాయి.మోహరించిన బలగాల్లో ప్రత్యేక దళాలు, ఫిరంగి విభాగాలు, వేగంగా స్పందించే బలగాలు ఉన్నట్లు సమాచారం. అమెరికా భూతల దాడులకు దిగే అవకాశం ఉందన్న అంచనాలతో ఇరాన్ సైన్యాన్ని అప్రమత్తం చేసినట్లు తెలుస్తోంది.దక్షిణ ప్రాంతాల నుంచి అమెరికా నేలమార్గంలో దాడులు చేసే అవకాశం ఉందని భావిస్తున్న ఇరాన్.. గల్ఫ్ ఆఫ్ ఒమాన్ సమీపంలోని మక్రాన్ తీర ప్రాంతంలో భారీగా బలగాలను మోహరించినట్లు సమాచారం. సైన్యాన్ని హై అలర్ట్‌లో ఉంచినట్లు కథనాలు వెల్లడించాయి.

INSURANCE FORM FILLING
GET IT RIGHT. STAY PROTECTED.

It's not just a form... it's your family's security, your business continuity and a better tomorrow.

Honest Insurance Builds a Stronger India

A MESSAGE TO CONSUMERS

- Stop asking for discounts or accepting payments for the first few months by agents or intermediaries.
- Fill the insurance form **truthfully** and **completely**.
- Understand what you are buying. Ask questions.
- Take insurance because you, your family and your business **NEED it.**

HEALTH Healthy Lives | **LIFE** Secure Families | **BUSINESS** Continuous Growth | **ASSETS** Protect What You Build | **RETIREMENT** A Dignified Tomorrow

INSURANCE IS A NEED, NOT A LUXURY

Plan Today | Protect Tomorrow | Prosper Together

A NOTE TO ALL AGENTS AND INSURERS

- Market and sell the policy **TRUTHFULLY,** not just to achieve your targets.
- Stop the useless, selfish incentives like Chairman's Club and abroad picnic trips.
- Focus on real needs of customers, not on false promises or short-term gains.
- Build long-term trust, not short-term "business" through dubious methods.

THE HARD FACT

Insurance coverage across all companies and all sectors has not even reached **10%** of population in India.

This shows how underinsured we are. Let's change this.

STOP THE FAKERY

- Don't mis-sell policies.
- Don't hide important terms.
- Don't push products just for targets.
- Don't create "business" through unethical methods.
- Don't compromise the trust of customers.

TIME FOR ACCOUNTABILITY

irdai

IRDAI should take action against these dubious methods of generating Insurance "businesses".

A transparent, fair and customer-centric insurance sector will build a stronger India.

BUY INSURANCE WISELY • FILL FORMS HONESTLY • SUPPORT A TRUSTED SYSTEM

Together for a Safer, Stronger and More Secure India.

Responsible Insurance Responsible Citizens

This is issued in the public interest by
Ashwin
NIC, LIC and CARE Insurance Agent
For a more informed, secure and responsible India.

Be Insured Be Prepared Be a Stronger India

Source : Nitya Kalyani The Hindu 21/9/2026.

Insurance Awareness • A Better Tomorrow

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com